TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
మంగళవారం జూలై 30,2024

## గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో సీఎం భేటీ







సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ మంగళవారం జూలై 30,2024 పేజీలు :16 వెల :రూ 6/-

# విద్యుత్ ప్లాంట్ల నిర్మాణంలో కుంభకోణం

**-ఝూర?ండ్‌లో 18% తక్కువకే బీహెచ్‌ఈఎల్‌కు టెండర్. తెలంగాణలో నామినేషన్‌పై ఎలా ఇస్తారు?**

**కమిషన్ విచారణను కొనసాగించాలనే సుప్రీంకోర్టు చెప్పింది అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



**అక్షరవిజేత తెలంగాణ**

తెలంగాణలో విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి చేసుకున్న ఒప్పందాల్లో భారీ కుంభకోణం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఝూర?ండ్‌లో ప్లాంట్ నిర్మాణ పనుల్ని బీహెచ్‌ఈఎల్ 18 శాతం తక్కువకు టెండర్ ద్వారా దక్కించుకుందని, అదే సంస్థకు అప్పటి తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి టెండర్ లేకుండా.. నామినేషన్ ప్రాతిపదికన అప్పగించటం అక్రమం కాదా అని ఆయన ప్రశ్నించారు. బడ్జెట్ పద్దులపై సోమవారం అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా సీఎం మాట్లాడారు. “యాదాద్రి విద్యుత్ ప్లాంట్ నిర్మాణ బాధ్యతల్ని బీహెచ్‌ఈఎల్‌కు తెలంగాణ ప్రభుత్వం అప్పగించింది. సివిల్ పనులు చేసే సామర్థ్యం ఆ సంస్థకు లేదు. సాంకేతిక అంశాలను మాత్రమే చేస్తుంది. మొత్తం కాంట్రాక్టులను ఆ సంస్థకు కట్టబెట్టి సివిల్ పనులను తమకు కావాల్సిన వారికి ఇప్పించుకున్నారు. ఏ ఒక్క ప్లాంటునూ సకాలంలో పూర్తి చేయలేదు. ఫలితంగా అంచనా వ్యయాలు భారీగా పెరిగాయి.

వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయనే వారిలో భయం గడిచిన సమావేశాల్లో ఆయన(జగదీశ్‌రెడ్డి) కోరిన మేరకే విద్యుత్ అక్రమాలపై విచారణ కమిషన్ వేశాం. విచారణ ప్రారంభం కాగానే వారికి సెగ తగిలింది. వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయన్న భయం పట్టుకుంది. దొరికిపోయామని అర్థమైంది. విచారణ కమిషన్‌ను రద్దు చేయాలంటూ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు అంగీకరించకపోవటంతో కేసీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. విచారణను నిలిపివేసేందుకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించలేదు. కమిషన్ ఛైర్మన్‌ను మార్చాలనే చెప్పింది. మీరు అబద్ధాలు చెప్పేకొద్దీ నేను నిజాలు చెబుతాను. జగదీశ్‌రెడ్డి ఆవేదన, ఆక్రోశం చూస్తోంటే విద్యుత్ అక్రమాల విషయంలో చంచల్‌గూడ జైలులో ఉన్నట్లు మాట్లాడుతున్నారు. ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు, యాదాద్రి పవర్ ప్లాంట్‌పై విచారణ కమిషన్ ముందు కేసీఆర్ ఎందుకు హాజరు కాలేదు? విచారణ కమిషన్‌కు నూతన ఛైర్మన్‌ను నియమిస్తాం.

**జైపాల్‌రెడ్డి కృషితోనే అదనపు విద్యుత్**


రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం జనాభా ప్రాతిపదికన కాకుండా వినియోగం ప్రాతిపదికన తెలంగాణకు అదనంగా విద్యుత్ వచ్చేలా అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్, యూపీఏ ఛైర్‌పర్సన్ జైపాల్‌రెడ్డి ఒప్పించారు. తెలంగాణకు అనుకూలంగా మౌఖిక ఉత్తర్వులు ఇప్పించారు. తెలంగాణకు 36 శాతం, ఆంధ్రప్రదేశ్‌కు 64 శాతం విద్యుత్ కేటాయించాలని చట్టంలో పేర్కొన్నారు. అయితే జైపాల్‌రెడ్డి కృషితోనే తెలంగాణకు 53.46 శాతం కేటాయింపు జరిగింది. తెలంగాణను చీకట్ల నుంచి కాపాడింది జైపాల్‌రెడ్డి మాత్రమే. మీరు కాదు.

**ఇండియాబుల్స్‌ను కాపాడేందుకే..**

గుజరాత్‌కు చెందిన ఇండియాబుల్స్ సంస్థను కాపాడేందుకు అప్పటి తెలంగాణ ప్రభుత్వం కాలం చెల్లిన సబ్-క్రిటికల్ టెక్నాలజీ విధానంలో విద్యుదుత్పత్తికి బీహెచ్‌ఈఎల్‌తో ఒప్పందం చేసుకుంది. సబ్-క్రిటికల్ విధానంలో విద్యుదుత్పత్తి నిమిత్తం వివరాలు2పేజీలో

## రెండో విడత రుణమాఫీ
# నిధుల జమ నేడే

**-రూ.1.50 లక్షల వరకు ఉన్న అప్పులకు విముక్తి**
**-శాసనసభ ప్రాంగణంలో ప్రారంభించనున్న సీఎం రేవంత్**
**-7 లక్షల మందికి రూ.7 వేల కోట్ల విడుదల!**




**అక్షరవిజేత తెలంగాణ**

రాష్ట్రంలో రెండో విడత పంటరుణాల మాఫీ ప్రక్రియ మంగళవారం ప్రారంభం కానుంది. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసే కార్యక్రమంలో రూ.1.50 లక్షల వరకు ఉన్న రుణాల మాఫీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిధులు విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరు కానున్నారు. రెండో విడతలో సుమారు 7 లక్షల మంది రైతులకు దాదాపు రూ.7 వేల కోట్లు మాఫీ చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది.

**మొదటి విడతలో రూ.6,035 కోట్ల జమ**

మూడు విడతల్లో రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిన విషయం తెలిసిందే. ఈ నెల 19న మొదటి విడత ప్రారంభించింది. వివరాలు 2 పేజీలో

# సభకు సీఎం వాస్తవాలే చెప్పాలి

**ఒప్పందం జరిగింది గృహావసరాల మీటర్ల కోసమే**
**‘వ్యవసాయ పంపుసెట్లకు మినహా’ అని అందులో స్పష్టంగా ఉంది**
**రేవంత్‌రెడ్డి అసలు అంశాన్ని వదిలి మిగతాదే చదివారు**
**బడ్జెట్ పద్దులపై చర్చలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి**






# శ్రీశైలం ప్రాజెక్టు గేట్ల ఎత్తివేత..

**భారీ వర్షాలతో శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం పెరగడంతో అధికారులు మూడు గేట్లు ఎత్తారు.**

**శ్రీశైలం అక్షరవిజేత**

భారీ వర్షాలతో శ్రీశైలం జలాశయానికి వరద నీరు పోటెత్తుతోంది. ఎగువ పరీవాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం పెరగడంతో అధికారులు మూడు గేట్లను 10 అడుగుల మేర గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 878.40 అడుగులు ఉంది. శ్రీశైలం పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా.. అడుగులు ఉంది. శ్రీశైలం పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 179.89 టీఎంసీలు నీటి నిల్వ ఉంది. వరద ప్రవాహం భారీగా వస్తుండటంతో మూడు గేట్లను ఎత్తిన కర్నూలు చీఫ్ ఇంజినీర్ కబీర్ బాషా.. ఒక్కో గేటు నుంచి 27వేల క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేశారు. 6, 7, 8 గేట్లను ఎత్తడం ద్వారా మొత్తంగా 81వేల క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదలైంది. కృష్ణమ్మ పరవళ్లు తొక్కడాన్ని వీక్షించేందుకు సందర్శకులు తరలివస్తున్నారు.

వివరాలు 2 పేజీలో

# సర్కారు బడిపై అపనమ్మకమే

**ప్రభుత్వ పాఠశాలల్లో నానాటికీ తగ్గుతున్న విద్యార్థులు**
**2021-22లో ఐదు తరగతుల వరకు 11.19 లక్షల మంది**
**2023-24లో కేవలం 8.15 లక్షల మంది పిల్లలే**
**శాసనసభలో ప్రవేశపెట్టిన నివేదికలో వెల్లడి**




**అక్షరవిజేత తెలంగాణ**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఏటేటా గణనీయంగా పడిపోతోంది. ఈ పరిణామం ప్రాథమిక, ప్రాథమికోన్నత బడుల్లో అధికంగా ఉంది. అదే సమయంలో ప్రైవేట్ పాఠశాలల్లో వారి సంఖ్య పెరుగుతుండటం గమనార్హం. అసెంబ్లీలో సోమవారం పాఠశాల విద్యాశాఖకు సంబంధించిన ఫలితాల బడ్జెట్‌పై విడుదల చేసిన నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. అందులో 2021-22, 2022-23, 2023-24 విద్యా సంవత్సరాల్లో పాఠశాలలు, విద్యార్థుల సంఖ్య, ఇతర అంశాలను పొందుపరిచారు. 2021-22లో విద్యాశాఖతోపాటు ఇతర శాఖల పరిధిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు 20,004 ఉండగా వాటిలో 11.19 లక్షల మంది విద్యార్థులు చదివారు. 2023-24లో వారి సంఖ్య 8.15 లక్షలకు పడిపోయింది. ఏకంగా 3.04 లక్షలు తగ్గింది. 2021-22లో ప్రాథమికోన్నత పాఠశాలలు(1-8 తరగతులు) 3,371 ఉండగా వాటిలో 3.26 లక్షల మంది విద్యార్థులు చదివారు. వారి సంఖ్య గత విద్యా సంవత్సరం(2023-24)లో 2.33 లక్షలకు పడిపోయింది. అంటే 93 వేలు తగ్గింది. ఉన్నత పాఠశాల(6-ఇంటర్ వరకు)ల్లోనూ ఇదే పరిస్థితి. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు ఏటేటా మెరుగుపడుతున్నాయి. ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టారు. గురుకుల పాఠశాలలు, కేజీబీవీలు పెరుగుతున్నాయి. అయినా పిల్లల సంఖ్య ఎందుకు పడిపోతోందన్న ప్రశ్న తలెత్తుతోంది. వాస్తవానికి గురుకులాలు, కేజీబీవీల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని, ఈ తగ్గుదల ప్రభుత్వ, స్థానిక సంస్థల(మండల, జిల్లా పరిషత్తు)లోనిదని నిపుణులు చెబుతున్నారు. మరోవైపు రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య పెరుగుతోంది. 2021-22 విద్యా సంవత్సరంలో వారి సంఖ్య 2,97,324 ఉండగా 2022-23లో 2,81,938 మంది పనిచేశారు. అయితే, 2023-24 సంవత్సరంలో వీరి సంఖ్య 3,16,571కు చేరడం గమనార్హం.

**రవాణా ఛార్జీలు ఇవ్వలేదు...**

విద్యా హక్కు చట్టం ప్రకారం పాఠశాలలు ఆవాసాలకు దూరంగా ఉంటే విద్యార్థులకు రవాణా ఛార్జీలు చెల్లించాలి. ఈమేరకు 2022-23లో 37,103 మంది, 2023-24లో 30,395 మంది అర్హులుగా ఉన్నా... ఒక్కరికి కూడా చెల్లించలేదు. ప్రస్తుతం వారి సంఖ్య 13,219కి తగ్గింది. ఈసారైనా ఇస్తారా? అన్నది చూడాలి.

ప్రస్తుత విద్యా సంవత్సరంలో 2,270 కంప్యూటర్ ల్యాబ్‌లు, 3,317 స్మార్ట్ తరగతి గదులు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నిరుడు 640 ల్యాబ్‌లు, 697 స్మార్ట్ తరగతులను ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించుకున్నా ఒక్కటీ నెరవేరలేదు.

2025 మార్చి 31 నాటికి రాష్ట్రంలో 8.31 లక్షల మంది నిరక్షరాస్యులను వయోజన విద్య ద్వారా అక్షరాస్యులుగా చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమం కింద రూ.15.67 కోట్లు కేటాయించారు. వాస్తవానికి 2022-23లో 4.15 వివరాలు2పేజీలో



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION



అక్షర విజేత
మంగళవారం జూలై 30,2024

# విద్యుత్ ప్లాంట్ల నిర్మాణంలో కుంభకోణం

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

**మొదటిపేజీ తరువాత**

విద్యుత్ ప్లాంట్ల నిర్మాణంలో కుంభకోణం

జైపాల్‌రెడ్డి కృషితోనే అదనపు విద్యుత్

రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం జనాభా ప్రాతిపదికన కాకుండా వినియోగం ప్రాతిపదికన తెలంగాణకు అదనంగా విద్యుత్ వచ్చేలా అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్, యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీలను జైపాల్‌రెడ్డి ఒప్పించారు. తెలంగాణకు అనుకూలంగా మౌఖిక ఉత్తర్వులు ఇప్పించారు. తెలంగాణకు 36 శాతం, ఆంధ్రప్రదేశ్‌కు 64 శాతం విద్యుత్ కేటాయించాలని చట్టంలో పేర్కొన్నారు. అయితే జైపాల్‌రెడ్డి కృషితోనే తెలంగాణకు 53.46 శాతం కేటాయింపు జరిగింది. తెలంగాణను చీకట్ల నుంచి కాపాడింది జైపాల్‌రెడ్డి మాత్రమే. మీరు కాదు.

ఇండియాబుల్స్‌ను కాపాడేందుకే..

గుజరాత్‌కు చెందిన ఇండియాబుల్స్ సంస్థను కాపాడేందుకు అప్పటి తెలంగాణ ప్రభుత్వం కాలం చెల్లిన సబ్–క్రిటికల్ టెక్నాలజీ విధానంలో విద్యుదుత్పత్తికి బీహెచ్‌ఈఎల్‌తో ఒప్పందం చేసుకుంది. సబ్–క్రిటికల్ విధానంలో విద్యుదుత్పత్తి నిమిత్తం పరికరాల తయారీకి ఇండియాబుల్స్–బీహెచ్‌ఈఎల్ ఒప్పందం చేసుకున్నాయి. ఈలోగా కేంద్రం నిబంధనలు మార్చి.. సూపర్ క్రిటికల్ విధానంలోనే విద్యుదుత్పత్తి చేయాలని స్పష్టం చేసింది. ఇండియాబుల్స్ తీవ్రస్థాయిలో నష్టపోయే పరిస్థితి వచ్చింది. అదే సమయంలో తెలంగాణ ప్రభుత్వం ముందుకొచ్చి సబ్–క్రిటికల్ విధానంలో ఉత్పత్తికి బీహెచ్‌ఈఎల్‌తో 2015లో ఒప్పందం చేసుకుంది. దేశవ్యాప్తంగా సోలార్, విండ్, థర్మల్ ఎనర్జీలు విస్తృతంగా అందుబాటులోకి రావటంతో కేంద్ర ప్రభుత్వం 2023లో కొంత వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వాటిని ఇప్పుడు ప్రస్తావిస్తూ 2015లో చేసుకున్న ఒప్పందం సక్రమమని చెప్పటం అర్థరహితం.

ఎక్కువ ధరకు ఎందుకు ఒప్పందం చేసుకోవాలి?

ఎన్టీపీసీతో విద్యుత్ కొనుగోలు ఒప్పందంపై రాష్ట్ర ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పినట్టు పత్రికల్లో వచ్చిందని ప్రస్తావిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కతో ఎన్టీపీసీ అధికారులు చర్చించారు. అనుమతులు కూడా ఇచ్చారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో ఒక్కో యూనిట్ కాస్త అటూఇటుగా రూ.5కు లభిస్తోంది. ఈ ప్లాంట్ పూర్తి కావటానికి నాలుగేళ్ల నుంచి ఐదేళ్లు పడుతుంది. పెట్టుబడి, లాభం కలిపితే.. యూనిట్ ధర రూ.8 నుంచి రూ.9 వరకు ఉంటుందని అంచనా. ప్రస్తుతం మార్కెట్‌లో తక్కువకే లభిస్తున్నప్పుడు ఎక్కువకు ఎందుకు ఒప్పందం చేసుకోవాలన్నది ప్రశ్న. ఆరోజు మార్కెట్ ధర ఎంత ఉంటుందో తెలియదు. ఆ అంశంపై అధికారులు అధ్యయనం చేస్తున్నారు. ఎన్టీపీసీ ప్లాంట్ నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కోసం ఏమీ ఆగలేదు. ప్లాంట్ ఏ రాష్ట్రంలో ఏర్పాటు చేస్తే అక్కడ ఉత్పత్తయ్యే విద్యుత్‌లో 85 శాతం ఆ రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉంటుంది.

చేసిన పాపం ఎక్కడికీ పోదు

చేసిన పాపం ఎక్కడికీ పోదు. అనుభవించక తప్పదు. జర్నలిస్టుపై కేసు పెట్టామని చెబుతున్నారు. భారాస అధికారంలో ఉన్న సమయంలో ఓ మహిళా జర్నలిస్టుపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసులు నమోదు చేశారు. మహిళ అని కూడా చూడకుండా జైలులో పెట్టారు. ఆమె వద్ద ఉన్న ఛానల్‌ను కూడా గుంజుకున్నారు. నేను అడ్వొకేట్‌ను ఏర్పాటు చేసి.. ఆమెకు బెయిలు ఇప్పించాను. నన్ను కూడా జైలులో పెట్టి ఐఎస్ఐ తీవ్రవాదులను ఉంచే డిటెన్షన్ సెల్‌లో పెట్టి లొంగదీసుకోవాలని చూశారు. కొట్లాడానే తప్ప వాళ్లకు లొంగలేదు. ఆడబిడ్డను అన్యాయంగా జైలులో వేసిన అప్పటి పాపం ఫలితాన్నే ఇప్పుడు ఆ కుటుంబం అనుభవిస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని తెలుగుదేశం పార్టీ సభ్యుడిగా ఉన్న సమయంలో ఇదే సభలో నేను ఎంత మాట్లాడానో రికార్డులు తెప్పించి చూడండి. అదే సమయంలో పార్లమెంటులో కేసీఆర్ ఎంత మాట్లాడారో రికార్డులు తీయండి. ఇతరుల త్యాగాల పునాదులపై అధికారంలోకి వచ్చింది వాళ్లు. అబద్ధాలు వినేందుకు ప్రజలు అమాయకులు కాదు" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

ఆ డబ్బంతా ఎక్కడికి వెళ్లింది?

తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదు వేల మెగావాట్ల సోలార్ విద్యుదుత్పత్తి పెంచామని భారాస నేతలు చెబుతున్నారు. అందులో రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా పెట్టలేదు. అదంతా ప్రైవేటు రంగం నుంచి వచ్చిందే. భద్రాద్రి విద్యుత్ ప్లాంట్‌ను రెండేళ్లలో పూర్తి చేస్తామని ఒప్పందం చేసుకున్నారు. ఏడేళ్లు పట్టింది. ప్రాజెక్టు వ్యయాన్ని రూ.10,515 కోట్లు పెంచారు. ఆ డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళ్లింది? రూ.25 వేల కోట్ల అంచనా వ్యయంతో యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని ప్రారంభించారు. 2020 నాటికి పూర్తి కావాలి. ఇప్పటివరకు పూర్తి కాలేదు. అంచనా వ్యయం రూ.34,548 కోట్లకు పెరిగింది. పూర్తి కావటానికి మరో రెండేళ్లు పడుతుందంటున్నారు. అప్పటికి అంచనా వ్యయం రూ.40 వేల కోట్లకు పెరిగే అవకాశం ఉండవచ్చు. ఎన్టీపీసీ ద్వారా ఒక్కో మెగావాట్ విద్యుదుత్పత్తికి రూ.7.38 కోట్ల వ్యయం అవుతోంటే..

# సర్కారు బడిపై అపనమ్మకమే

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

**మొదటిపేజీ తరువాత**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఏటేటా గణనీయంగా పడిపోతోంది. ఈ పరిణామం ప్రాథమిక, ప్రాథమికోన్నత బడుల్లో అధికంగా ఉంది. అదే సమయంలో ప్రైవేట్ పాఠశాలల్లో వారి సంఖ్య పెరుగుతుండటం గమనార్హం. అసెంబ్లీలో సోమవారం పాఠశాల విద్యాశాఖకు సంబంధించిన ఫలితాల బడ్జెట్‌పై విడుదల చేసిన నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. అందులో 2021-22, 2022-23, 2023-24 విద్యా సంవత్సరాల్లో పాఠశాలలు, విద్యార్థుల సంఖ్య, ఇతర అంశాలను పొందుపరిచారు. 2021-22లో విద్యాశాఖతోపాటు ఇతర శాఖల పరిధిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు 20,004 ఉండగా వాటిలో 11.19 లక్షల మంది విద్యార్థులు చదివారు. 2023-24లో వారి సంఖ్య 8.15 లక్షలకు పడిపోయింది. ఏకంగా 3.04 లక్షలు తగ్గింది. 2021-22లో ప్రాథమికోన్నత పాఠశాలలు(1-8 తరగతులు) 3,371 ఉండగా వాటిలో 3.26 లక్షల మంది విద్యార్థులు చదివారు. వారి సంఖ్య గత విద్యా సంవత్సరం(2023-24)లో 2.33 లక్షలకు పడిపోయింది. అంటే 93 వేలు తగ్గింది. ఉన్నత పాఠశాల(6-ఇంటర్ వరకు)ల్లోనూ ఇదే పరిస్థితి. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు ఏటేటా మెరుగుపడుతున్నాయి. ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టారు. గురుకుల పాఠశాలలు, కేజీబీవీలు పెరుగుతున్నాయి. అయినా పిల్లల సంఖ్య ఎందుకు పడిపోతోందన్న ప్రశ్న తలెత్తుతోంది. వాస్తవానికి గురుకులాలు, కేజీబీవీల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని, ఈ తగ్గుదల ప్రభుత్వ, స్థానిక సంస్థల(మండల, జిల్లా పరిషత్తు)లోనిదని నిపుణులు చెబుతున్నారు. మరోవైపు రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య పెరుగుతోంది. 2021-22 విద్యా సంవత్సరంలో వారి సంఖ్య 2,97,324 ఉండగా 2022-23లో 2,81,938 మంది పనిచేశారు. అయితే, 2023-24 సంవత్సరంలో వీరి సంఖ్య 3,16,571కు చేరడం గమనార్హం.

రవాణా ఛార్జీలు ఇవ్వలేదు...

విద్యా హక్కు చట్టం ప్రకారం పాఠశాలలు ఆవాసాలకు దూరంగా ఉంటే విద్యార్థులకు రవాణా ఛార్జీలు చెల్లించాలి. ఈమేరకు 2022-23లో 37,103 మంది, 2023-24లో 30,395 మంది అర్హులుగా ఉన్నా... ఒక్కరికి కూడా చెల్లించలేదు. ప్రస్తుతం వారి సంఖ్య 13,219కి తగ్గింది. ఈసారైనా ఇస్తారా? అన్నది చూడాలి. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 2,270 కంప్యూటర్ ల్యాబ్‌లు, 3,317 స్మార్ట్ తరగతి గదులు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నిరుడు 640 ల్యాబ్‌లు, 697 స్మార్ట్ తరగతులను ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించుకున్నా ఒక్కటీ నెరవేరలేదు. 2025 మార్చి 31 నాటికి రాష్ట్రంలో 8.31 లక్షల మంది నిరక్షరాస్యులను వయోజన విద్య ద్వారా అక్షరాస్యులుగా చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమం కింద రూ.15.67 కోట్లు కేటాయించారు. వాస్తవానికి 2022-23లో 4.15 లక్షల మందిని, 2023-24లో 8.31 లక్షల మందిని అక్షరాస్యులుగా చేయాలనే లక్ష్యమున్నా... రాష్ట్ర ప్రభుత్వం నుంచి పరిపాలనా అనుమతి దక్కకపోవడంతో ఆ కార్యక్రమం అమలవలేదు.

# సభకు సీఎం వాస్తవాలే చెప్పాలి

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

**మొదటిపేజీ తరువాత**

'మా ప్రభుత్వం రూ.30 వేల కోట్ల రుణం వదులుకునేందుకు సిద్ధపడిందే కానీ, విద్యుత్ సంస్కరణలను అమలు చేసేందుకు నిర్ణయించలేదు. ఇదే విషయాన్ని సభలో మేము చెబితే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏదో తవ్వి తీసినట్లు అసలు విషయాన్ని వదిలేసి ఒప్పందంలోని మిగిలిన అంశాలను చదివి వినిపించారు' అని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే జి.జగదీశ్‌రెడ్డి విమర్శించారు. బడ్జెట్ పద్దులపై సోమవారం శాసనసభలో ఆయన మాట్లాడారు. 'గృహావసరాలకు మీటర్లు పెట్టాలని ఒప్పందం జరిగింది. అందులో వ్యవసాయ పంపుసెట్లకు మినహా అనే విషయం స్పష్టంగా ఉంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనకు వీలుగా దాన్ని విస్మరించి మిగిలిన విషయాలను చదివారు. సభకు వాస్తవాలే చెప్పాలి. అప్పులు తెచ్చామంటున్నారు.. అవును తెచ్చాం. తెలంగాణ వచ్చినప్పుడు చాలినంత విద్యుత్ లేదు. ఉత్పత్తి చేయాలి, సామర్థ్యాన్ని పెంచాలి. అవి ఎలా వస్తాయి. అందుకే అప్పులు చేశాం. విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి ఒప్పందం చేసుకున్న తరవాత జాతీయ హరిత ట్రైబ్యునల్‌లో కేసులు దాఖలయ్యాయి. తర్వాత కరోనా.. ఇలా ఒకదాని తరవాత మరో సమస్యలు వచ్చాయి. ఆలస్యానికి అవి కూడా కారణాలు.

పెరిగిన తలసరి విద్యుత్ వినియోగం..

రాష్ట్రం ఏర్పడినప్పుడు 7,778 మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉంటే మా పదవీ కాలంలో దాన్ని 19,483 మెగావాట్లకు పెంచాం. విభజన సమయానికి రాష్ట్రంలో 74 మెగావాట్ల సోలార్ విద్యుత్ సామర్థ్యం ఉంటే మేము దాన్ని 5,661 మెగావాట్లకు తీసుకొచ్చాం. 2014లో తలసరి విద్యుత్ వినియోగం 1,196 యూనిట్లు ఉంటే దాన్ని 2,349 యూనిట్లకు పెంచాం. రాష్ట్రం ఏర్పడినప్పుడు ఉన్న 400, 220, 132 కేవీ సబ్‌స్టేషన్ల నుంచి కొత్త లైన్లను భారీగా ఏర్పాటు చేశాం. అందుకోసం అప్పులు తెచ్చాం. రుణాలు తీసుకురాకుండా మంత్రాలతో వాటన్నింటిని ఏర్పాటు చేయలేం కదా.

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు లంచాలిస్తాయా?

బీహెచ్‌ఈఎల్‌తో ఒప్పందం చేసుకుంటే తప్పు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఎక్కడైనా లంచాలు ఇస్తాయా. ఏం మతలబులు ఉంటాయో

# రెండో విడత రుణమాఫీ నిధుల జమ నేడే

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

**మొదటిపేజీ తరువాత**

రాష్ట్రంలో రెండో విడత పంటరుణాల మాఫీ ప్రక్రియ మంగళవారం ప్రారంభం కానుంది. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసే కార్యక్రమంలో రూ.1.50 లక్షల వరకు ఉన్న రుణాల మాఫీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిధులు విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరు కానున్నారు. రెండో విడతలో సుమారు 7 లక్షల మంది రైతులకు దాదాపు రూ.7 వేల కోట్లు మాఫీ చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది.

మొదటి విడతలో రూ.6,035 కోట్ల జమ

మూడు విడతల్లో రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిన విషయం తెలిసిందే. ఈ నెల 19న మొదటి విడత ప్రారంభించింది. అందులో సుమారు 10.83 లక్షల కుటుంబాలకు చెందిన 11.34 లక్షల ఖాతాల్లో రూ.6,035 కోట్లు జమ చేసినట్లు సర్కారు పేర్కొంది. తెల్ల రేషన్‌కార్డు, ఆధార్ నంబరు, ఇతర వివరాలు సరిగా లేకపోవడం, అసలు కంటే వడ్డీ ఎక్కువగా ఉండటం వంటి కారణాలతో పలువురికి నిధులు జమ కాలేదు. ఆదాయ పన్ను చెల్లింపుదారులు, ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్‌దారులను అర్హుల జాబితా నుంచి ప్రభుత్వం తొలగించింది. మొదటి విడతలో రుణమాఫీ కానివారి వినతుల స్వీకరణకు జిల్లా కార్యాలయాలు, మండలాల్లో హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేసింది. మరోవైపు, మండల వ్యవసాయాధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులకు పలువురు వినతులు సమర్పించారు. అవి ఇంకా పరిష్కారం కాలేదు. రెండో విడత జాబితాలో నిధుల విడుదల అనంతరం ఈ ప్రక్రియలో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే.. స్పష్టత వస్తుందని, వాటిని పరిష్కరించేందుకు అవకాశముందని ప్రభుత్వం భావిస్తోంది.

రైతువేదికల్లో ప్రత్యక్ష ప్రసారం: తుమ్మల

రెండో విడత రుణమాఫీ ప్రారంభ కార్యక్రమాన్ని శాసనసభ ప్రాంగణంలో మంగళవారం టీ విరామ సమయంలో నిర్వహించనున్నారు. సీఎం, మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు ఇందులో పాల్గొననున్నారు. లోక్‌సభ నియోజకవర్గానికి ఇద్దరేసి రైతుల చొప్పున ఆహ్వానించి.. వారికి సీఎం చేతుల మీదుగా చెక్కులను అందజేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం ఉన్న అన్ని రైతువేదికల్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

**మొదటిపేజీ తరువాత**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. తాజాగా మహారాష్ట్రకు గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్‌ను నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన త్వరలో బాధ్యతలను స్వీకరించనున్నారు. సీపీ రాధాకృష్ణన్ స్థానంలో తెలంగాణ కొత్త గవర్నర్‌గా జిష్ణు దేవ్ వర్మ నియమితులయ్యారు. మరో రెండు రోజుల్లో జిష్ణు దేవ్ వర్మ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ క్రమంలో ప్రస్తుత గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. అనంతరం అసెంబ్లీ సమావేశాలకు బయలుదేరి వెళ్లారు.

# శ్రీశైలం ప్రాజెక్టు గేట్ల ఎత్తివేత.. పర్యాటకుల సందడి!

**శ్రీశైలం అక్షరవిజేత**

**మొదటిపేజీ తరువాత**



భారీ వర్షాలతో శ్రీశైలం జలాశయానికి వరద నీరు పోటెత్తుతోంది. ఎగువ పరీవాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం పెరగడంతో అధికారులు మూడు గేట్లను 10 అడుగుల మేర గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 878.40 అడుగులు ఉంది. శ్రీశైలం పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 179.89 టీఎంసీలు నీటి నిల్వ ఉంది. వరద ప్రవాహం భారీగా వస్తుండటంతో మూడు గేట్లను ఎత్తిన కర్నూలు చీఫ్ ఇంజినీర్ కబీర్ బాషా.. ఒక్కో గేటు నుంచి 27వేల క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేశారు. 6, 7, 8 గేట్లను ఎత్తడం ద్వారా మొత్తంగా 81వేల క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదలైంది. కృష్ణమ్మ పరవళ్లు తొక్కడాన్ని వీక్షించేందుకు సందర్శకులు తరలివస్తున్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE
ENABLE
NOTIFICATION

విజేత
మంగళవారం జూలై 30,2024
హైదరాబాద్

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## చాలా రోజుల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
2003–04 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు తమ పాఠశాల జ్ఞాపకాలను నిమ్మర వేసుకుంటూ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారికి ఆనాడు విద్యాబుద్ధులు నేర్పినటువంటి గురువులను మళ్లీ తమ పాఠశాలకు పిలిపించి ఘనంగా సత్కరించడం జరిగింది. వారి అమూల్యమైన సందేశాలను పొందడం జరిగింది. ఆనాటి విద్యార్థులందరు తమ తమ రంగాలలో ఉంటూ సమాజ హితం కోసం కృషి చేయాలని అలాగే అందరూ కలిసికట్టుగా ఉంటూ ఎవరికి ఎలాంటి అవసరం ఏర్పడిన, సమస్య ఏర్పడిన సమిష్టిగా ఉండాలని నిర్ణహించుకోవటం చాలా చక్కటి పరిణామం. ఉపాధ్యాయులు మాట్లాడుతూ జీవన విధానంలో అత్యుత్తమమైన విలువలని పాటించాలని సంఘజీవిగా ఉండాలని పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర ఎనలేనిదని వారికి చక్కటి విద్యా బుద్ధులు నేర్పాలని, వారిని సరియైన మార్గంలో పయనించేలా పెంచాలని దేశ హితం కోసం కృషి చేయాలని తెలిపారు.
కార్య క్రమంలో ఆనాటి ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ రెడ్డి, ఉపాద్యాయులు అనంత్ రెడ్డి, నర్శింహా రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నర్సింహులు, ఖాజా పాషా, స్వరూప టీచర్, కిష్టయ్య, బురాన్ లు, ఆనాటి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేసిన తెలుగుదేశం నాయకులు



అక్షర విజేత, గోపాలపురం
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం గోపాలపురం మండలంగోపాలపురం ఉప్పరగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో. స్కూల్ లో విద్యార్థినీ విద్యార్థులకు బట్టలు, బ్యాగ్స్, నోట్ బుక్స్ పంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీధర్ ,మాజీ ఎంపీటీసీ ప్రసాద్ బాబు ,మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సుబ్బారావు వెంకటేష్ నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



అక్షర విజేత, గోపాలపురం,
తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం నల్లజర్ల లో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ సభ్యులు ఆధ్వర్యంలో సోమవారం గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు.అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటీ వెంకటరాజు మాట్లాడుతూ, ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సమస్యలను పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ను ఘనంగా సత్కరించారు. మరియు మండలంలోని ముఖ్య తెలుగుదేశం నాయకులు. పాల్గొన్నారు.అనంతరం విశ్రాంత ఉద్యోగులు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ను ఘనంగా సత్కరించారు. మరియు మండలంలోని ముఖ్య తెలుగుదేశం నాయకులు. పాల్గొన్నారు.

# ఎంపీపీ స్పెషల్ పాఠశాల నందు ఘనంగా విద్యా వారం కార్యక్రమం





అక్షర విజేత, గోపాలపురం,
శిక్ష సప్తా (విద్యా వారం)భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన విద్యా విధానం 2020 సంవత్సరం లో ప్రారంభం అయి 2024 కి నాలుగు సంవత్సరాలు అయిన సందర్భంగా భారత ప్రభుత్వం జూలై 22 వ తేది నుండి 28 వ తేది వరకు శిక్షా సప్తా (విద్యావారం) గా ప్రకటించిన సందర్భముగా భోధన సామాగ్రి ప్రదర్శన భాషా గణితం లో పునాది అభ్యాస సకల్పయాత్ర,మరియు ప్రతిజ్ఞ క్రీడా దినం విద్యార్థిని విద్యార్థులతో క్రీడలు నిర్వహించడం, సాంస్కృతికకార్యక్రమాలునిర్వహణ. టెక్నాలజీ (సాంకేతికం) కంప్యూటర్ యొక్క విడి బాగాలు వివరణ.మొక్కలు నాటే కార్యక్రమం – వేప,మామిడి,నిమ్మ మొదలగు మొక్కలను సేకరించి పాఠశాల అవరణ లో నాటడం. జరిగింది సోమవారంశుభదిన్ భోజన్ తిథి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్ర్యమాలు పాఠశాల విద్యార్థుల తల్లితండ్రులు ప్రధానోపాధ్యాయులు రేగని రామకృష్ణ , పి.శ్రీనివాస్ మాస్టారు,ఎం.నిరంజన్ కుమార్ మాస్టారు కె.వెంకట్రావు, నిర్వహించారు (శుభధిన్) తిథి కార్యక్రమం దాత గా బిజెపి జిల్లా నాయకులు దున్న సుమన్ బాబు హాజరై 1 వ తరగతి లో నూతనం గా ప్రవేశం పొందిన విద్యార్థులకు పలక ల ను, నోటు పుస్తకాలు పంపిణి చేశారు, అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తో స్తితి గతులపై తెలుసుకొన్నారు.పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రం చేయడానికి పంచాయితీ సిబ్బంది రాకపోవడం సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ఈ కార్ర్యమంలో బిజెపి నాయకులు, ఓరుగంటి వెంకట ప్రతిరాజు,సోనాయల వెంకట్. ఎం సాల్మన్ రాజు ఉపాధ్యాయులు, విద్యార్థిని ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుల గణన లెక్క తేల్చాలి, జనాభా దామాషా ప్రకారం బీసీలకు న్యాయం చేయాలి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లచెరువు అంజా గౌడ్

అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్నాయకుడు నాలా చెరువు అంజా గౌడ్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం 80 శాతం ఉన్న బీసీల లెక్క తేల్చాకే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని, 80 శాతం ఉన్న బీసీలు కేవలం ఓట్లేసే యంత్రాలుగా, జెండాలు మోసే కూలీలుగా ఉన్నారని, ఇప్పటికైనా బహుజనులు కళ్ళు తెరిచి రాజ్యాధికారం చేపట్టాలని, తలవంచే మేకల్ని బలిస్తారు కానీ ఎదురు తిరిగే సింహాలను కాదని, ఎక్కడ చూసినా పిడికెడు శాతం ఉన్న అగ్రవర్ణాలు భూకబ్జాలు, ఇసుక మాఫియా లు చేస్తూ విచ్చలవిడి సంపాదనతో దోచుకుంటున్నారని, ఇప్పటికైనా వెల్దుర్తి ప్రజలు మంచి కి చెడు నీ గుర్తించి న్యాయం చేసే వాళ్లని ఎంచుకుంటే భవిష్యత్తు బాగుంటుందని, కులవృత్తిని నమ్ముకున్న మేము అధికారం కోసం కాకుండా ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో వస్తున్నామని, ఎలాంటి దౌర్జన్యాలు చెయ్యని మమ్మల్ని గెలిపిస్తే ప్రజాసేవకై పోరాటం చేస్తామ ని ఆయన పిలుపునిచ్చారు, బహుజన రాజ్యాధి కారు కోసం పాటుపడతామని నాలా చెరువు అంజాగౌడ్ పిలుపునిచ్చారు మేము లీడర్లం ఎన్నటికీ కాదని కేవలం ప్రజా సేవకులమే అని ఆయన పేర్కొన్నారు. జనాభా దామాషా ప్రకారం 80 శాతం ఉన్న బీసీల లెక్క తేల్చాకే ఎన్నికలు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.



# ఎస్ బి ఐ టి కళాశాల చైర్మెన్ ఆర్ జేసీ కృష్ణ కు శుభాకాంక్షలు జర్నలిస్ట్ జానిపాషా, ఎస్ బి ఐ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ ప్రభాకర్.

అక్షర విజేత ఖమ్మం టౌన్ :–
ఖమ్మం జిల్లా కేంద్రంలో స్వర్ణ భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలకు యూజీసీ (ఢిల్లీ) %ఐ% జె ఎన్ టి యూ .హైదరాబాద్ సంస్థలు ప్రకటించిన అటానమస్ హోదా లభించడం పట్ల ఖమ్మం జిల్లా విద్యావేత్తలు, ప్రముఖులు, రాజకీయ విశ్లేషకులు, మేధావులు హర్షం వ్యక్తం చేశారు..
ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఆర్ జేసీ కృష్ణకు ప్రముఖ జర్నలిస్టి టి యూ డబ్లు జె (టి జె ఎఫ్ )ఎలక్ట్రానిక్ మీడియా (టె%శీ%జు)ఖమ్మం జిల్లా అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ ఎస్ కే జానీపాషా, ఖమ్మం ఎస్ బి ఐ బ్యా%శీ%క్ డిప్యూటి మేనేజర్ యలమందల ప్రభాకర్ అభినందనలు తెలిపారు..ఈమేరకు ఆర్ జేసీ



కృష్ణ కు పుష్ప గుచ్ఛ%శీ% అ%శీ%దజేసి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అటానమస్ హోదాతో లభించడం పట్ల ఇక్కడ విద్యనభ్యసిస్తున్న స్టూడెంట్స్ కు నాణ్యమైన చదువుతో ఉపాధి అవకాశాలు కలిపించబడతాయని, గతంలో కూడా ఇక్కడి విద్యార్థులకు ప్లేస్ మెంట్స్ కలిపించి అనేక మంది స్టూడెంట్స్ బంగారు భవిష్యత్ కు బాటలు వేసిన కీర్తి ఎస్ బి ఐ టి కే దక్కిందని వారన్నారు. చైర్మెన్ ఆర్ జేసీ కృష్ణ విద్యావేత్త కావడంతో పిల్లలకు నాణ్యమైన సులభతర విద్య అంశంలో మెళకువలు జాగ్రత్తలు తెలియపరుస్తూ ముందుకు వెళ్లడం హర్షణీయమన్నారు..

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలలో శిక్ష సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పండ్ల పంపిణీ.

అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట సుబ్బయ్య తోట లో ఉన్న గుంటూ వెంకటప్పయ్య మున్సిపల్ ప్రాథమిక పాఠశాల, గాంధీపేట లో ఉన్న మున్సిపల్ గర్ల్స్ ప్రాథమిక పాఠశాలలో ఈరోజు శిక్ష సప్తాహ్ కార్యక్రమములో చివరి రోజు సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు సిహెచ్ అనంతలక్ష్మి అక్కయ్య విజ్ఞప్తి వేరకు రెండు ప్రాథమిక పాఠశాలలో జయ జయ సాయి ట్రస్ట్ శ్రీ దత్త సాయి సన్నిధి ఆధ్వర్యంలో విద్యార్థులకు జామకాయలు అరటి పళ్ళు సపోటా పండ్ల పంపిణీ కార్యక్రమం ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజీ నిర్వహించారు, ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ గవర్నమెంట్ గత వారం రోజుల నుంచి శిక్ష సప్త కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఈరోజు చివరి రోజు సందర్భంగా విద్యార్థులకు భోజన్ కార్యక్రమంలో భాగంగా పండ్ల పంపిణీ కార్యక్రమం జజయ జయసాయి ట్రస్ట్ వారు నిర్వహించారని ట్రస్ట్ చైర్మన్ బాలాజీ కి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సౌజన్య తదితరలు పాల్గొన్నారు– బాలాజీ మాట్లాడుతూ గత 13 సంవత్సరములుగా ఆధ్యాత్మిక సేవతోపాటు సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా భోజన్ వారు నిర్వహించారని ట్రస్ట్ చైర్మన్ బాలాజీ కి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సౌజన్య తదితరలు పాల్గొన్నారు– బాలాజీ మాట్లాడుతూ గత 13 సంవత్సరములుగా ఆధ్యాత్మిక సేవతోపాటు సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్రతి సంవత్సరం దాతల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నేటి బాలలే రేపటి పౌరులని వారు ఆరోగ్యంగా ఉంటే సమాజం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని తెలియజేశారు ,





## తగరం బాలకిష్టి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన : జంగ బిచుపల్లి యాదవ్



అక్షర విజేత చిన్నంబావి

చిన్నంబావి మండల పరిధిలోని కోప్పునూర్ గ్రామానికి చెందిన తగరం బాలకిష్టి నిన్న ఉదయం అనారోగ్యంతో మరణించినారు. ఈ విషయం తెలుసుకున్న కొప్పునూరు గ్రామ మాజీ సర్పంచ్ జంగా బీచుపల్లి యాదవ్ వారి ఇంటిదగ్గరకు వచ్చి తగరం బాలకిష్టి మృతదేహాని పూలమాలతో నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.కాంగ్రెస్ పార్టీ తరపునుంచి మీకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగ బిచుపల్లి యాదవ్ తో పాటు వడ్డెమాన్ బిచ్చన్న,తగరం రవివర్మ,వడ్డెమాన్ బాలస్వామి,తగరం పెద్ద లక్ష్మయ్య,వడ్డెమాన్ కురుమయ్య,తగరం కాన్షిరాం,తగరం కల్లు శ్రీను,కత్తి వెంకటస్వామి,తగరం కురుమయ్య,తగరం నాని,వడ్డెమాన్ సురేష్,కత్తి ఖాజా,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు నివాళులర్పించారు.

## అందవెల్లి బ్రిడ్జ్ వద్ద రాకపోకలు బంద్



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం అందవెల్లి వద్ద గల పెద్దవాగుపై నిర్మించిన బ్రిడ్జ్ వద్ద సోమవారం ఉదయం ఓ భారీ లారీ బురదలో కూరుకుపోవడంతో రాకపోకలుపూర్తిగా నిలిచిపోయాయి. లారీని బయటకు లాగితే గాని ఇతర వాహనాలు, ఆటోలు వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. అధకారులు స్పందించి త్వరగా రాకపోకలను పునరుద్దరించాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

## పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే సతీమణి



గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్మిచేడు కు చెందిన జమ్మలమ్మ దేవాలయం పూజారి లచ్చ గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ఆర్థిక సాయం అందజేశారు. అదే విధంగా జమ్మిచేడు కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి వాళ్లు అక్క లక్ష్మీ అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి వారి స్వగృహం చేరుకుని ఆయె పార్థివ దేహానికి పూలమాలవేసి అదే విధంగా జమ్మిచేడు కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి వాళ్లు అక్క లక్ష్మీ అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి వారి స్వగృహం చేరుకుని ఆయె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ఆర్థిక సాయం అందజేశారు.ఎమ్మెల్యే సతీమణి వెంట మాజీ ఆలయం కమిటీ చైర్మన్ సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భగీరథ వంశీ, ప్రవీణ్, రాముడు, మహిళా నాయకురాలు రాధా, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మైదవోలు గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం.

**మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని శాంతియుత వాతావరణంలో జీవించాలి.**
**ఎడ్లపాడు ఇన్చార్జి ఎస్ఐ బాలకృష్ణ.**



అక్షర విజేత ఎడ్లపాడు

పల్నాడు జిల్లా ఎస్పీ కే. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ప్రతినెలా నిర్వహించే పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా ఎడ్లపాడు ఇన్చార్జి ఎస్ఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో మైదవోలు గ్రామంలో జరిగింది. ఇన్చార్జి ఎస్ఐ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మీ గ్రామం సమస్యత్మక గ్రామం కాబట్టి మీరు తగాదాలకు పోకుండా మీరు స్నేహభావంతో మెలిగి హింసకు తావు లేకుండా చూసుకోవాలని కోరారు.మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని శాంతియుత వాతావరణంలో జీవించాలని కోరారు.ముఖ్యంగా తల్లిదండ్రులు మైనర్ బాలికల విషయంలో తగు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలు ఆన్లైన్ మోసాలకు గురి కావద్దని,ఏదైనా సమస్యలు ఉత్పన్నమైనచో శాంతియుత వాతావరణం పరిష్కరించుకోవాలని సూచించారు.మీ గ్రామంలో పేకాట, మద్యం బెల్ట్ షాపులు నిర్వహించకుండా పెద్దలు పోలీసు వారితో సహకరించాలని అన్నారు.మైనర్ బాలురకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని, లైసెన్సు లేకుండా వాహనాలు నడపరాదని, అలా నడిపిన కేసులు కు గురి అవుతారని అన్నారు.గొడవలు చేసుకోవద్దని కొత్త చట్టాల ప్రకారం కఠినమైన శిక్షలు ఉంటాయని కొత్త చట్టాల గురించి స్థానికులకు వివరిస్తూ శాంతియుత వాతావరణంలో జీవించాలని గ్రామస్తులను కోరారు.మీకు ఏమైనా సమస్యలు వచ్చినచో పోలీస్ స్టేషన్ కి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానికులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత మేలుకో... గంజాయి మానుకో




అక్షర విజేత : నిర్మల్ జిల్లా : బాసర

నిర్మల్ జిల్లా :-బాసర మండల కేంద్రంలో మాదక ద్రవ్యాల కట్టడిలో భాగంగా జిల్లా ఎస్పీ.జానకి షర్మిల ఆదేశాల మేరకు పోలీసులు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఎస్సై.గణేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే యువతకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నమన్నారు.అందులో భాగంగానే అన్ని విద్యా సంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు.తద్వారా.. యువత చెడు దారిలో వెళ్లకుండా ఉండేందుకు.. డ్రగ్స్ వినియోగించకుండా అవగాహన కల్పించేందుకు.. పలు కార్యక్రమాలు చేపట్టడంతో పాటు బస్టాండ్,రైల్వే స్టేషన్ , త్రిబుల్ ఐటీ కళాశాలలో బహిరంగ ప్రదేశాలలో యువత మేలుకో... గంజాయి మానుకో అనే నినాదంతో వివరాలు కనిపించేలా రాయించామని, అదేవిధంగా ఎవరైనా డ్రగ్స్ వంటి నిషేధిత మూలికలు అమ్మినట్టు తెలిస్తే నేరుగా పోలీసులను సంప్రదించేందుకు o91 87126 59540 లేదా 100 డయల్ చేయాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై. గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## నంబర్ ప్లేట్ లేని వాహనాల్ని సీజ్... కంగ్టి ఎస్సై ఎస్ విజయ్ కుమార్



అక్షరవిజేత,కంగ్టి :

నంబర్ లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని కంగ్టి ఎస్సై విజయ్ కుమార్ సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వాహనాలకు నంబర్ లేకపోవడం, ఉన్న కూడా అస్తవ్యసంగా ఉండి కనిపించకపోవడం లాంటి వాటిని సీజ్ చేస్తామని పేర్కొన్నారు. ఇదే కాకుండా వాహనాలకు సంబంధించిన వివిధ రకాలు లైసెన్సులు, ఇన్సూరెన్స్, హెల్మెట్ కలిగి ఉండాలని ఆయనకు స్పష్టం చేశారు. ముఖ్యంగా ఇలాంటి వాటిపై చర్యలు తీసుకుంటామనే విషయం తెలిసినప్పటి కూడా కొంతమంది నిర్లక్ష్యంగా ఉంటున్నారని అన్నారు గతంలో వివిధ రకాలుగా ఆపరాదు రుసువులు వేధించినప్పటికీ కూడా ఆ విషయాన్ని పట్టించుకోకపోవడం మంచి పద్ధతి కాదని సూచించారు ఇది ఇలా ఉంటే వాహనాలు తనిఖీలు భాగంగా నెంబర్ ప్లేట్లు లేని ఎనిమిది ద్విచక్ర వాహనాలు పట్టుకొని సీజ్ చేస్తామని తెలిపారు. ఇందులో జందార్ సిహెచ్ పండరి, బిచ్చయ్య ,హెడ్ కానిస్టేబుల్ కనుక రాజ్

## వినూత్న ఆవిష్కరణలపై యువత దృష్టి సారించాలి. ఎమ్మెల్యే మేఘారెడ్డి.



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.


ఉన్నత చదువులు అభ్యసించి ప్రయోగాత్మక ఆలోచనలు కలిగిన యువకులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించడ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు పంటలకు, చీడపీడల నివారణ కోసం రసాయనాలను పిచికారి చేసే సమయంలో రైతుల శరీర రక్షణ కోసం యువకులు వేముల ప్రవీణ్, ఓం ప్రకాష్ లు వినూత్నంగా తయారుచేసిన ప్రత్యేక వస్త్రం గురించి ఎమ్మెల్యే కు వివరించారు సోమవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే కార్యాలయంలో వారు ఆయనతో కలిసి మాట్లాడారు రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రైవేట్ కంపెనీ తరపున ఒక ప్రత్యేక వస్త్రాన్ని తయారు చేస్తున్నామని అందుకు తమ సహకారం కావాలని వారు ఎమ్మెల్యే ని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించారు ప్రజలకు ఉపయోగపడే వినూత్న ఆవిష్కరణలపై మీలాంటి యువత దృష్టి సారించి అధునాతన వ్యవసాయాన్ని పెంపొందించేందుకు సహకరించాలని నూతన వస్త్రాన్ని తయారుచేసిన వారిని ఆయన అభినందించారు.

## ప్రమాదానికి గురైన వ్యక్తి చికిత్స కై ఎల్ ఓ సి అందజేసిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలం కోన సముద్రం గ్రామానికి చెందిన ఎం. జయవంత్ అనే వ్యక్తి ఇటీవల యాక్సిడెంట్ కు గురికావడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. ప్రమాదానికి గురైన వ్యక్తి చికిత్సకు అధిక మొత్తంలో ఖర్చు అవుతుండడంతో, ఈ విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా కుటుంబ సభ్యులు బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది. దీంతో ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రెండు లక్షల 50వేల ఎల్.ఓ.సి.ని స్థానిక మండల గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అందింప చేశారు. ఎల్ ఓ సి అందజేయడం పట్ల బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి ప్రమాదానికి గురైన ఎం. జయవంత్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు పలు పథకాలను అమలు చేయాలి



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి వినతిపత్రం మండల ఉద్యమకారుల కమిటీ కార్యవర్గ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల కమిటీ నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 250 గజాల ప్లాటు, పింఛన్, ఉచిత బస్ సౌకర్యం, హెల్త్ కార్డులు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు బి.సి. నాయకులుసుంకేట్ వై. నరసయ్య, దశరథ్, ఎం. గంగాధర్, డి. బాబురావు, మల్లూరి రాజారాం, మామిడి రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE
ENABLE
NOTIFICATION

విజేత
మంగళవారం జూలై 30,2024
హైదరాబాద్

## గోదాములను పరిశీలించిన రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**ఖమ్మం వ్యవసాయ మార్కెట్,రూరల్ మండలం లోని పెద్దతండా,**



అక్షర విజేత ఖమ్మం:- రఘునాథపాలెం మండలంలోని జింకలగూడెం గ్రామంలోని గోదాములను గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సందర్శించారు.గోదాముల్లో ఉన్న నిల్వలను ఆయన పరిశీలించారు. గోదాముల సామర్థ్యం తో పాటు ఎంతమంది హమాలీలు ఉన్నారు లాంటి తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని గోడౌన్ ఇంచార్జి కి నాగేశ్వరరావు సూచించారు. తొలిసారిగా గోడౌన్ కి వచ్చిన చైర్మన్ ని గోడౌన్ సిబ్బంది శాలువా తో సన్మానించారు.అనంతరం నాగేశ్వరరావు గారు గోదాము ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ జావిద్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మోక్క శేఖర్ గౌడ్,ఆర్ ఎమ్ పద్మావతి,మేనేజర్ సుందర్ లాల్,కార్పోరేటర్ మలీదు వెంకటేశ్వర్లు,బచ్చలికూరి నాగరాజు,జెర్రిపోతుల అంజనీ, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు..

## జేసీఐ ఇందూరుకు అవార్డులు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జేసీఐ ఇందూరు విభాగాలలో పలు అవార్డులను అందజేశారు. ఆదివారం సికింద్రాబాద్ లో నిర్వహించిన " కల్కి మిడ్కాన్" అవార్డు ల కార్యక్రమంలో జేసీఐ ఇందూర్ వివిధ విభాగాలలో 11 అవార్డ్స్ కైవసం చేసుకుంది. రీజియన్ జోన్ ఉపాధ్యక్షులు హరి కోయల్కర్ అవార్డులను అందచేశారు. ఉత్తమ కమ్యూనిటీ డెవలప్మెంట్ ఉత్తమ అధ్యక్షుడు మనోజ్ కుమార్, ఉత్తమ క్లబ్, ఉత్తమ జోన్ అధికారి నయన్ జిల్కార్, ఉత్తమ సభుడు, ఉత్తమ రిపోర్టింగ్, ఉత్తమ సాయక పూర్వ అధ్యక్షులు విజయనంద్, ఉత్తమ ఇంపాక్ట్ 2030, స్పెషల్ ప్రాజెక్ట్స్, తదితర అవార్డ్స్ దక్కాయి. కార్యక్రమం లో జేసీఐ ఇందూరు అధ్యక్షుడు మనోజ్ కుమార్ , జోన్ అధికారి నయన్ జిల్కార్, పూర్వ అధ్యక్షులు విజయానంద్, లావణ్య, సభ్యులు నిపుణ్, జైపాల్ పాల్గొన్నారు. ఈ అవార్డులు రావడానికి సహకరించిన పూర్వ అధ్యక్షులకు ,సభ్యులకు అధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు.

## నేషనల్ కన్స్యూమర్ కమిషన్ జిల్లా చైర్మన్ అరుణ చక్రవర్తుల



అక్షర విజేత పటాన్చెరు నేషనల్ కన్స్యూమర్ కమిషన్ జిల్లా చైర్మన్ గా సంగారెడ్డి పట్టణ శివారు బీరంగూడ కు చెందిన చక్రవర్తుల అరుణ నియామకమయ్యారు. హైదరాబాద్ లో నీ సరస్వతీ పరిషత్ ఆడిటోరియంలో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో ఈ మేరకు ప్రకటించారు. అనంతరం జిల్లా చైర్మన్ గా ఎన్నికైన చక్రవర్తుల అరుణకు జాతీయ చైర్మన్ ఎం వి ఎల్ నాగేశ్వరరావు చేతులమీదుగారాష్ట్రస్థాయి సమావేశంలో ఈ మేరకు ప్రకటించారు. అనంతరం జిల్లా చైర్మన్ గా ఎన్నికైన చక్రవర్తుల అరుణకు జాతీయ చైర్మన్ ఎం వి ఎల్ నాగేశ్వరరావు చేతులమీదుగా నియామక పత్రాన్ని అందించారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర చైర్మన్ నల్ల మాస శ్రీకాంత్ గౌడ్ కి చక్రవర్తుల అరుణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కన్జ్యూమర్ రైట్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తానని స్పష్టం చేశారు.

# బిచ్కుంద లో సెంటర్ లైటింగ్ రోడ్డు పనులకు మోక్షం కలిగేదెప్పుడో

**-శిలాపలకాలకే పరిమితమైన రోడ్డు పనులు**

**-రోడ్డు పనులు ప్రారంభించాలని బురదలో మోకాళ్లపై నిరసన తెలిపిన రాజు**





అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని నాలుగు వరుసల విస్తరణ రోడ్డు పనులకు మోక్షం కలగడం లేదు. ప్రభుత్వాలు మారిన బిచ్కుంద ప్రజల కల సాకారం కావడం లేదు. గత ప్రభుత్వంలో అసెంబ్లీ ఎన్నికల ముందు రోడ్డు పనులను మొదలుపెట్టి ఎన్నికల కోడ్ రావడంతో అలాగే వదిలేశారు. అనంతరం ఎన్నికల తర్వాత ప్రభుత్వం మారడంతో కాంగ్రెస్ పార్టీ నుండి నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు 11/03/2024 తేదీన రోడ్డు విస్తరణ పనుల కోసం శిలాపలకం,శంకుస్థాపన నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ రావడంతో మళ్లీ రోడ్డు పనులను ఆపేశారు. ఇలా గత ప్రభుత్వంలో రెండుసార్లు శిలాఫలకాలు, ఈ ప్రభుత్వంలో ఒకసారి శిలాఫలకానికే పరిమితమైంది. వర్షాకాలం కావడంతో రోడ్డుపై గుంతలు ఏర్పడి గుంతలలో భారీగా వచ్చి నీరు చేరి రోడ్డు మొత్తం బురదతో నిండి ఉంటుంది. ఈ రోడ్డుపై ప్రయాణం చేయడానికి ప్రయాణికులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. దీంతో ప్రజల అవస్థలు చూడలేక జహీరాబాద్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన రాజు సోమవారం బురదలో దిగి మోకాళ్లపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పనులు శిలాఫలకాలకే పరిమితమయ్యాయని తెలిపారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, అధికారులు స్పందించి రోడ్డు పనులు మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. లేని యెడల ప్రజల తరఫునుండి తాను పోరాటం చేస్తానని, నిరసన మరింత ఉధృతం చేస్తానని హెచ్చరించారు.

# 2870, 2871 సర్వే నెంబర్ల లోని ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయవద్దు

**. . . . ఎన్నారై కాలనీలోని ఇల్లీగల్ లే అవుట్ వెంచర్ గా కార్పొరేషన్ ప్రకటన**

**. . . సబ్ రిజిస్టార్ కు లేఖ రాసిన మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్**




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ నగరంలోని బోధన్ రోడ్ లో గల ఎన్ఆర్ఐ కాలనీలో 2870, 2871 సర్వే నంబర్లలో గల ప్లాట్ల ను రిజిస్ట్రేషన్ చేయవద్దని నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మంద మకరంద్ నిజామాబాద్ సబ్ రిజిస్టార్ కు లేఖ రాశారు. నిజామాబాద్ నగరంకు చెందిన కాంగ్రెస్ నేత రియల్ వ్యాపారికి సంబంధించిన వెంచర్ లో ఎలాంటి లేఅవుట్ లేకుండానే అనుమతులు తీసుకోకుండా వెంచర్ ఏర్పాటు చేశారని కమిషనర్



ఇదివరకే అక్కడ ప్లాట్లను కొనవద్దని ప్లెక్సీలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. బోధన్ రోడ్ లో అతి ఖరీదైన ప్రాంతంగా పేరుందిన ఎన్నారై కాలనీలో వెలిసిన వెంచర్ లో ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే కాంగ్రెస్ నాయకుడు ఏర్పాటు చేసి ప్లాట్లను క్రయవిక్రయాలు చేసే ప్రక్రియ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ విషయంపై అక్షర విజేత పత్రికలో వచ్చిన కథనంపై మున్సిపల్ కమిషనర్ స్పందించి అక్కడ ప్లాట్లు కొనవద్దని ప్రకటన జారీ చేసిన విషయం విదితమే. అయితే కొందరికి ఆ ప్లాట్లను గుడ్డు చప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్ చేస్తున్నట్టు గుర్తించిన కమిషనర్ సంబంధిత సర్వే నంబర్లలోని ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయవద్దని సబ్ రిజిస్టార్ కు లేఖ రాయడం గమనార్హం. ఎన్నారై కాలనీలో గజానికి 25 వేలకు పైచిలుకు ధర పలికే చోట వెంచర్ యజమానులు ప్రభుత్వానికి ఎలాంటి పన్నులు చెల్లింపులు లేకుండానే , పర్మిషన్లు తీసుకోకుండానే వెంచర్లు ఏర్పాటు చేయడం విశేషం. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ ఎన్నారై కాలనీ వెంచర్ పై ఉక్కు పాదం మోపుతున్నారు.

# ర్యాలం పాడు రిజర్వాయర్ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి...

అక్షర విజేత గద్వాల్ టౌన్
ర్యాలంపాడు రిజర్వాయర్ 4 టిఎంసిలు నీటిని నింపి రైతులకు రెండు పంటలకు నీళ్లు ఇవ్వాలి
బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి దరూర్ మండలం లోని ర్యాలం పాడు రిజర్వాయర్ ను మరియు పంపు హౌస్ పరిశీలించిన బిజెపి జిల్లా నాయకులు..ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ..
మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ గద్వాల నుండి హైదరాబాద్ దాక పాదయాత్ర చేసి పోరాటంతో ఆనాడు నెట్టెంపాడు సాధించుకోవడం జరిగింది..నెట్టెం పాడు రిజర్వాయర్ రెండు లక్షల ఎకరాలకు నీరు అందించిన డీకే అరుణమ్మ పోరాట ఫలితమే అని అన్నారు ..ర్యాలంపాడు రిజర్వాయర్ కు నాలుగు టీఎంసీలు సామర్థ్యం ఉంటే ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యం వలన అది ఒక టిఎంసి కి పరిమితమైందని అన్నారు..డీకే అరుణమ్మ 90% పనులు పూర్తి చేస్తే 10 సంవత్సరాలలో అధికారంలో ఉన్న నాయకులు 10 శాతం పనులు పూర్తి చేయలేదు..
ఈ 10 శాతం పనులు పూర్తి చేస్తే రైతులకు రెండు పంటలు పండించు కునే విధంగా ఉంటుందని అన్నారు..రాలంపాడు రిజర్వాయర్ వెంటనే మరమ్మత్తులు చేయించి 4 టిఎంసి నీటిని నిలపాలని చివరి ఆయకట్ట వరకు నీరు అందించాలని అన్నారు.



ఆనాడు ర్యాలం పాడు రిజర్వాయర్ ను ప్రారంభించి డికె అరుణమ్మగారు నాలుగు టీఎంసీలు నీళ్లుఇస్తే ఈనాటి వరకు కాలువలకు మరమ్మత్తులు చేయలేదని ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి చొరవ చూపి కాలువల్లో ముళ్ళ కంపలు తీసి చివరి ఆయకట్టు వరకు నీరందించే విధంగా అధికారులు చొరవ చూపాలని అన్నారు.నెట్టెం పాడు ప్రాజెక్టు ద్వారా ప్రతి ప్యాకేజీ పూర్తి చేయాలని ,గట్టు ఎత్తిపోతల పథకం,99 ప్యాకేజీ పూర్తి చేయాలని అన్నారు..లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాదయాత్ర చేసిరిజర్వాయర్ పెండింగ్ పనులు పూర్తి అయ్యేంతవరకు భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని జిల్లా అధ్యక్షుడు అన్నారు.
ర్యాలంపాడు రిజర్వాయర్ నాలుగు టీఎంసీలు నిండితే మూడు మోటార్లు పనిచేయాలని కానీ ఇక్కడ ఒక



మోటార్ పనిచేస్తుందని అన్నారు.మోటార్ల దగ్గర పనిచేసిన ఉద్యోగులు ప్రతి సంవత్సరం ఒక ఏజెన్సీకి మారుస్తుండడంతో తక్కువ జీతాలు ఇస్తున్నారని వాళ్లకు ప్రభుత్వం నడిపిస్తే ఎక్కువ ఉద్యోగులు కావాలని ఏజెన్సీకి ఇవ్వడంతో తక్కువ ఉద్యోగులను పెట్టి నడిపించి వాళ్లకు పని కి వేతనం ఇవ్వడం లేదని వీళ్లకు ఏజెన్సీ రద్దుచేసి ప్రభుత్వం ద్వారా సరైన వేతనం ఇవ్వాలని అన్నారు..ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు అసెంబ్లీకి పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మధుసూదనయ్య, దరూర్ కిష్టన్న,దేవదాస్, అనిల్,మర్ల బీడు జనార్దన్ రెడ్డి, మల్లేం దొడ్డి వెంకటేశ్వర రెడ్డి, పాలవాయి రాముడు, గూడూరు నాగప్ప నరసింహ శెట్టి డబ్బిలేటి నరసింహ, మోహన్ రెడ్డి, ఓంకార్, తదితరులు ఉన్నారు..

## మృతురాలి కుటుంబానికి మాజీ సర్పంచ్ ఏల లత- కృష్ణ ఆర్థిక సహాయం



అక్షర విజేత,నంగునూర్:- నంగునూరుమండలం తిమ్మాయిపల్లి గ్రామంలో సోమవారం రోజు ఉదయం మల్యాల బాలవ్వ ఆరోగ్యం బాగాలేక చనిపోవడం జరిగింది మరణ వార్త తెలియగానే గ్రామ మాజీ సర్పంచ్ ఎలా లలిత - కృష్ణ ముదిరాజ్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 4000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

## హెల్మెట్, సరి అయిన కాగితాలు, లైసెన్స్, ఇన్సూరెన్స్ వాహనదారులు కలిగి ఉండాలి



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం లోని బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామంలో సోమవారం బాల్కొండ మండల ఎస్సై, యాసిర్ అరాపత్, హెడ్ కానిస్టేబుల్ జయవంతరావు రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు. పలు వాహనాలకు సరియైన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు, హెల్మెట్, నంబర్ ప్లేట్లు లేకపోవడంతో పలు వాహనాలకు జరిమానాలు విధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బాల్కొండ మండల ఎస్సై యాసిర్అరాపత్ మాట్లాడుతూ వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు, హెల్మెట్, వాహన కాగితాలు, ఇన్సూరెన్స్ సౌకర్యం కలిగి ఉండి, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, జాగ్రత్తగా వాహనాలు నడుపుతూ ఇంటికి క్షేమంగా చేరుకోవాలని, సరియైన పత్రాలు లేకుండా డ్రైవింగ్ చేసి జరిమానాల బారిన గురికా వద్దని బాల్కొండ మండల ఎస్సై, యాసిర్ అరాఫత్ వాహనదారులకు సూచించారు.

## మోర్తాడ్ బస్టాండ్ లో నిరుపయోగంగా మారిన మూత్రశాలలు మరుగుదొడ్లు

**. . . నానా ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు**

**. . . చిత్తశుద్ధి లేని ఆర్టీసీ అధికారులు**



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ బస్టాండ్ ప్రాంతంలో మూత్రశాలలు, మరుగుదొడ్లు గత ఏడాది నుండి నిరుపయోగంగా మారడంతో ప్రయాణికులు, ముఖ్యంగా మహిళా ప్రయాణికులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో రెండు, మూడుసార్లు, మరుగుదొడ్లు ,మూత్రశాలలు, బస్టాండు పైకప్పు స్లాబు సైతం మరమ్మత్తులు ప్రభుత్వము ఆర్టిసి అధికారులు సంయుక్తంగా నిర్వహించారు. మరమ్మత్తు పనులు జరిగే సమయంలో చిత్తశుద్ధి లేని అధికారుల నిర్లక్ష్యం, అధికారులను అధికారులు పనులను పర్యవేక్షించకపోవడం వల్ల, కాంట్రాక్టర్ నాణ్యతలేని పనులు చేపట్టడమే కాకుండా, మూత్రశాలలకు, మరుగుదొడ్లకు సరియైన పైప్ లైన్ నిర్మాణం చేపకట్ట పోవడం వల్ల, గత ఏడాదిగా మోర్తాడ్ బస్టాండ్ లో మూత్రశాలలు, మరుగుదొడ్లు నిరుపయోగంగా మారిపోవడంతో, వర్షాకాలం కాలం వల్ల ప్రయాణికులు మరింత నానా ఇబ్బందులకు పైప్ లైన్ నిర్మాణం లోపం వల్ల మూత్రశాలలు మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయని తెలుస్తోంది. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఉన్నత ఆర్టీసీ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని నిరుపయోగంగా మారిన మూత్రశాలల, మరుగుదొడ్ల నిర్మాణం పనులను వెంటనే చేపట్టి, ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని, ప్రయాణికులు, స్థానికులు, కోరుతున్నారు.

## ఈ కల్తీ కల్లు నుండి మమ్మల్ని కాపాడండి మహాప్రభో

**-వారం నుండి ప్రజల్లో గత మూడు నాలుగు రోజుల నుండి కల్తీ కల్లు చర్చ జరుగుతుంది**

**-వినడానికి ఇది మామూలు వార్త నేలే అనుకుంటే పొరపాటే వేల మంది ఆరోగ్యాన్ని ఆసుపత్రి పాలు చేసే విషం ఈ కల్తీకల్లు**

**-ఈ కల్లు కు అలవాటు పడిన ఏ వ్యక్తి అయినా ఇది లేకుంటే పిచ్చోడైపోతాడు**

**-ఈ కల్లు ను సేవించేది కూలీ నాలి చేసుకునే బీదవారే ఈ కల్తీ కల్లు సేవించి ఆస్పత్రి పాలు**

అక్షర విజేత గద్వాల్ టౌన్

వైద్యం కొరకు లక్షల రూపాయలు అవసరమయితాయి ఎక్కడి నుంచి తెస్తారు డబ్బును వీళ్ళు అవి లేని అతి సామాన్య బడుగు జీవులే ఈ కల్లు ని సేవించేది అసలు మన నియోజకవర్గంలో ఈత చెట్లు ఎన్ని ఉన్నాయో ప్రతి ఒక్కరికి తెలుసు కానీ ప్రతిరోజు లక్షల్లో వ్యాపారం చేస్తున్నారు =
వీరి లాభాల కొరకు బడుగు బలహీనుల్ని రోగాల పాలు చేసే ఈ మత్తు పానీయం అమ్మే వారిని శిక్షించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ప్రవర్తిస్తున్నారు అధికారులకు వారి వాటా వారికి ముట్టుతోందని ప్రజలు భావిస్తున్నారు ఈ అక్రమ సంపాదనతో ఒకవైపు ప్రజల ఆరోగ్యాన్ని మరొకవైపు యువత భవిష్యత్తుని నాశనం చేస్తున్నారు యువతను మందుకు జల్సాలకు అలవాటు చేసి వారు దేనికి పనికి రాకుండా చేస్తున్నారు మన పరిసరాల్లో ఎంత కల్లు ను సేకరిస్తారో అంతే విక్రయించాలని ఎంఐఎం పార్టీ ప్రజల తరపున డిమాండ్ చేస్తుంది అధికారులు కూడా వీటి మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని లంచాలకు లొంగకూడదని ఇటువంటి లంచాలతో వచ్చే సొమ్ము మీ కుటుంబాలకు శాపంగా మారుతుందని తెలియజేస్తూన్నాం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన రాజకీయ నాయకులు ఏం చేస్తున్నారు మీకు కూడా ఇందులో భాగం వుందా అనే ప్రశ్న ప్రజలకు వస్తుంది ఇలాంటి వారికి పదవుల్ని కూడా కట్టబెడుతున్నారు ప్రజలు గమనిస్తున్నారు తర్వాత మీ ఇష్టం=నిందితుల్ని కఠినంగా శిక్షించాలని కోరుతున్నా

## అట్టహాసంగా ముగిసిన మొహారం పండగ

### దట్టీలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నా కోనాపూర్ బక్కప్ప





అక్షర విజేత సంగారెడ్డి : సదాశివపేట మండలంలోని కోనాపూర్ గ్రామంలో సోమవారం ఘనంగా మొహారం పండగ,ఈ సందర్భంగా కోనాపూర్ బక్కప్ప పీర్లకు దట్టీలు సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయడం జరుగుతుందని, మనుషులందరు వేరైనా మనందరి రక్తం ఒక్కటే అన్నారు,గ్రామంలో విదులగుండా పీర్లను ఊరేగించి ఒక చోటకు ప్రజలందరి చేసి అలవా,ఆటపాటలతో సంతోషంగా పండగను జరుపుకోవడం సంతోషం అన్నారు, ప్రతి సంవత్సరం సంప్రదాయం సంప్రదాయాలను గౌరవించుకుంటు ఒకరినొకరు పలకరించుకుంటు అన్నతమ్ములా కలిసి మెలసి ఉండటం పీర్ల పండగ ప్రత్యేక అని అన్నారు,గ్రామీణ వ్యవస్థను గ్రామ గ్రామ సంప్రదాయాలను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని అలాగే గ్రామంలో ప్రతి సంవత్సరం జరిగే అతిపెద్ద పండుగగా కొనసాగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మా గ్రామ సాహెబ్ మహబూబ్ అలీ,గ్రామ మైనారిటీ పెద్దలు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు....

## భారీ వర్షం వర్షాల వలన ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణ





అక్షరవిజేత,జైనూర్ : నార్నూర్ మండలం నాగలకొండ-గొండుగూడలో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు కుర్సెంగ సీతారామ్, భీంబాయి దంపతుల నివాసం పూర్తిగా నేలమట్టమయింది. నిత్యవసర సరుకులు కూడా తడిచి చెడిపోవడంతో ఆ దంపతులకు తినటానికి నిత్యవసర సరుకులు,ఉండటానికి నివాసం లేక ఆందోళన చెందుతున్న క్రమంలో మండలంలో పర్యటనకు వెళ్లిన కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణక్క నాగల కొండ గ్రామానికి వెళ్లి వారిని పరామర్శించారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వారికి నిత్యావసర సరుకులు అందించారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని, తొలి విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చూస్తానని ఆ దంపతులకు సుగుణక్క భరోసా ఇచ్చారు. అనంతరం విషయాన్ని మండల తహసీల్దార్ కు ఫోన్లో వివరించి ఇల్లు కూలిపోయి నిరుపేదలైన ఈ దంపతులను ఆదుకోవాలని, నిత్యావసర సరుకుల కోసం తక్షణ

## అర్యవైశ్య సంఘం అధ్యక్షులు గా వంగపల్లి వార్ యోగేష్ ఏకగ్రీవంగా ఎన్నిక.



అక్షర విజేత జుక్కల్ నియోజవర్గం

కామారెడ్డి జిల్లా మద్నూర్ అర్య వైశ్య సంఘం అధ్యక్షులు గా రెండవ సారి ఏకగ్రీవంగా వంగపల్లి యోగేష్ ఎన్నికయారు అర్య వైశ్య సంఘం అభివృద్ధి కృషి కీ ప్రత్యేకంగా పాత్ర పోషిస్తున్న యోగేష్ కు కుల సంఘం అర్య వైశ్య సమస్త సభ్యులు ఏకగ్రీవంగా ఏనుకోవడం జరిగింది అర్య వైశ్య సంఘం సమస్త సభ్యుల కు తమవంతు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అర్య వైశ్య సంఘం అధ్యక్షులు యోగేష్ మాట్లాడుతు తమపై నమ్మకం తో రెండవ సారి అధ్యక్షులుగా ఏనుకునందుకు నమ్మకాని మాము చేయను అంటూ పేర్కొన్నారు ఇందులో అర్య వైశ్య కుల పెదాలు మామిడ్ వార్ రాజు చందూసెట్ సతీష్ సెట్ సంతోష్ సెట్ బాను సెట్ అజయ్ సురేష్ సెట్ సునీల్ సెట్ సంజు సెట్ గ్రామ పెదాలు అర్య వైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు....

## సైబర్ నెరగల గురించి అవగాహన సదస్సు

**నిజాంసాగర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం లో**



అక్షర విజేత జుక్కల్

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కస్తూర్బా గాంధి విద్యాలయం నందు కళాబృందం ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. విద్యార్థినిలకు షీటీం గురించి, సైబర్ నేరాల గురించి మూడ నమ్మకాలు గురించి, రోడ్డు భద్రత గురించి, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా నిర్మూలన మరియు డ్రగ్స్, మత్తు పదార్థాలు గురించి అవగాహన కల్పించనైనది. షీటీం నెం. 8712686094, సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1 9 3 0 కు కాల్ చేసి వినియోగించుకోవలేనని చెబుతూ, అత్యవసర పరిస్థితుల టోల్ ఫ్రీ నెంబర్ 100, 108, 1930, 181 ల విలువలు తెలుపనైనది. ఇట్టి కార్యక్రమానికి కళాబృందం సభ్యులు, నిజాంసాగర్ %వా×% సుధాకర్ %ఉ% సిబ్బంది మరియు పాఠశాల సిబ్బంది ప్రభాకర్, సాయిలు, శేషారావుతదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్, సరి అయిన కాగితాలు, లైసెన్స్, ఇన్సూరెన్స్ వాహనదారులు కలిగి ఉండాలి

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం లోని బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామంలో సోమవారం బాల్కొండ మండల ఎస్సై, యాసిర్ అరాపత్, హెడ్ కానిస్టేబుల్ జయవంతరావు రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు. పలు వాహనాలకు సరియైన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు, హెల్మెట్, నంబర్ ప్లేట్లు లేకపోవడంతో పలు వాహనాలకు జరిమానాలు విధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బాల్కొండ మండల ఎస్సై యాసిర్అరాపత్ మాట్లాడుతూ వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు, హెల్మెట్, వాహన కాగితాలు, ఇన్సూరెన్స్ సౌకర్యం కలిగి ఉండి, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, జాగ్రత్తగా వాహనాలు నడుపుతూ ఇంటికి క్షేమంగా చేరుకోవాలని, సరియైన పత్రాలు లేకుండా డ్రైవింగ్ చేసి జరిమానాల బారిన గురికా వద్దని బాల్కొండ మండల ఎస్సై, యాసిర్ అరాఫత్ వాహనదారులకు సూచించారు.

## వేణుకాలనీ పార్కును ఓపెన్ జిమ్ పరికరాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్





అక్షర విజేత గద్వాల్ టౌన్
గద్వాల పట్టణం 3వ వార్డ్ వేణుకాలనీ పార్కును ఓపెన్ జిమ్ పరికరాలను మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగులుయాదవ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళల కోసం ఓపెన్ జిమ్ చిన్నారుల కోసం అట సామాగ్రి ఏర్పాటు చేయడం జరిగింది. పార్కులో పెరిగిన పిచ్చి మొక్కలు డోజర్ ద్వారా శుభ్రం చేయించారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఉదయం సాయకాలం వాకింగ్ వచ్చే కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మరిరాము వడ్డేకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతు రుణ మాఫీ రెండవ విడత నిధుల విడుదల . . . కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

Crop Loan Waiver-phase wise Abstract

| S No | Phase | No. of Loan Accounts | Loan Waiver Amount(in Rupees) | Loan Waiver Amount(In Crores) |
|---|---|---|---|---|
| 1 | 1st phase(up to 1 lakh) | 44469 | 2256166416 | 225.62 |
| 2 | 2nd phase (up to 1.5 Lakh)- To be processed | 22868 | 2105387938 | 210.54 |
| | | **67337** | **4361554354** | **436.16** |

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా చేపట్టిన రైతు రుణమాఫీ రెండవ విడత నిధులను మంగళవారం (జూలై 30) ఉదయం 11.00 గంటలకు విడుదల చేయనుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, రైతులు, అధికారుల సమక్షంలో రెండో విడత రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం జరుగుతుందన్నారు. రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో లబ్దిదారులైన రైతులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొంటారని తెలిపారు.

## షాబాద్ లో ఘనంగా బోనాలు





అక్షర భారతి షాబాద్:
మండల కేంద్రంలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది.గ్రామంలోని నలుమూలల నుండి వివిధ కాలని వాసులు నలుమూలల నుండి బోనాలు, డప్పుల, వాయిద్యాలతో,పొతురాజుల విన్యాసాలతో ఊరేగింపుగా వెల్లి బొడ్రాయి చుట్టూ ప్రదక్షిణ చేసి పోచమ్మ ఆలయానికి వెళ్ళడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు వీక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కల్వకొల్లు వెంకటయ్య,దండు రాహుల్,జడల రాజు, గంధం గౌరిశ్వర్, చంద్రయ్య, సత్యం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా హేయమైన చర్య అందరం కలిసి కట్టుగా అక్రమ రవాణాను నిర్మూలిద్దాం

## -మానవ అక్రమ రవాణాపై గోడ పత్రిక ఆవిష్కరణ

అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
మానవ అక్రమ రవాణా హేయమైన చర్య అని దానిని అందరం కలిసి కట్టుగా నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అడిషనల్ అండ్ అడ్మిన్ డీసీపీ నరేష్ కుమార్ అన్నారు. మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం(జూలై 30)ను పురస్కరించుకుని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఏఐడీ) సంస్థ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా రూపొందించిన గోడ పత్రికను డీసీపీ నరేష్ కుమార్ ఖమ్మం కమిషనరేట్ కార్యాలయంలోని తన చాంబర్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మానవ అక్రమ రవాణాపై ప్రతి సంవత్సరం జూలై 30న అవగాహన పెంచడానికి, అక్రమ రవాణా బాధితుల హక్కులను ప్రోత్సహించడానికి, రక్షించడానికి ఈలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. మానవ అక్రమ రవాణా, ఆధునిక బానిసత్వం, దోపిడీని నియంత్రించడానికి కృషిచేయాలని అన్నారు. వ్యక్తుల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యునైటెడ్ స్టేట్స్ యొక్క జాతీయ మానవ అక్రమ రవాణా అవగాహన దినోత్సవంను ప్రతి సంవత్సరం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100, 1098, 112, 87126 56858 తదితర నెంబర్లకు ఫోన్ చేసి తక్షణ సహాయం పొందొచ్చని తెలిపారు. ఐక్యరాజ్యసమితి తీర్మానం ద్వారా వ్యక్తుల అక్రమ




రవాణాకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవం స్థాపించబడి 2014లో మొదటిసారిగా నిర్వహించబడిందని అన్నారు. మానవ అక్రమ రవాణాను అందరం కలిసి అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ యాంటీ హ్యూమన్ ట్రాకింగ్ యూనిట్ ఇంచార్జ్ సిఐ బాలాజీ, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ డైరెక్టర్ పిఎస్ఎస్ హరి ప్రసాదరావు, కో-ఆర్డినేటర్స్ శ్రీనివాస్, రాజేష్, ఏ.హెచ్.టి.యు సభ్యులు నరసింహారావు, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందూర్ సమస్యల పై అసెంబ్లీలో గళమెత్తిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తాను ఎమ్మెల్యే గా గెలిచినప్పటినుండి ఇందూరు నియోజకవర్గం అభివృద్ధికి ఒక్క రూపాయి ఇచ్చిన పాపానపోలేదని కనీసం 100 మీటర్ల రోడ్ వేసిన దాఖలాలు లేవని ఇందూర్ అర్బన్ నియోజకవర్గం పైన ఎందుకు వివక్షా అని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. సోమవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే ధన్ పాల్ ఇందూరు సమస్యలపై గళమెత్తారు. గెలిచిన ఎమ్మెల్యేలు ప్రజలకు ప్రతినిధులని ఓడిపోయిన వారు కాదని ప్రజలు సమస్యలపై తమని అడుగుతారని కొడంగల్ నియోజకవర్గంలో పది శాతం నిధులు తమ నియోజకవర్గానికి ఇచ్చిన ఇందూర్ నగరం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుందన్నారు. తన నియోజకవర్గంలో రోడ్స్, డ్రైనేజీ వ్యవస్థలు సరిగా లేక ప్రజలందరు నానా ఇబ్బందులు పడుతున్నారని, కాలు బయట పెట్టలేని పరిస్థితి ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మా నగర ప్రజల గోసను అర్థం చేసుకొని ఇందూర్ నగర అభివృద్ధికి సరిపడ నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ విషయంలో కెసిఆర్ చెప్పింది ఇందూర్ ప్రజలు ఇప్పటికి మరిచిపోలేదని కెసిఆర్ అల్లుడు వస్తే ఎక్కడ పండుకోవాలి..? కోళ్లని ఏడ కమ్మలి..? మేకను ఏడ కట్టేయాలి..? ఆడపిల్ల బట్టలు ఎక్కడా మార్చుకోవాలి..? ఆడబిడ్డల ఆత్మగౌరవ సమస్య కాదా అని బ్రహ్మాండంగా డబుల్ బెడ్ రూమ్



ఇల్లు కట్టిస్తాం అని, సొంత ఇంటి జాగా ఉంటే 5 లక్షలు ఇస్తామని కళ్ళబొల్లి మాటలు చెప్పి పదేళ్లకు మా నియోజకవర్గంలో నాగారంలో 396,బైపాస్ లో 252 సాలిసాలని ఇల్లు నిర్మించి వాటిని అర్హులైన వారికీ కేటాయించకుండా అవి శిథిలావస్థలో ఉన్నాయని గత ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యతిరేకంగా ఎంపిక చేసిన లిస్ట్ రద్దు చేసి నిజమైన అర్హుల జాబితా ఎంపిక చేసి వారికీ ఇండ్లు కేటాయించాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వంవ్యతిరేకంగా ఎంపిక చేసిన లిస్ట్ రద్దు చేసి నిజమైన అర్హుల జాబితా ఎంపిక చేసి వారికీ ఇండ్లు కేటాయించాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులైన వారికీ మంజూరు చేయాలనీ ప్రభుత్వానికి డిమాండ్ చేసారు. నిజామాబాదు జిల్లాలో ఎంతో మంది చదువుకున్న యువత ఉపాధి అవకాశాలు లేక గల్ఫ్ దేశాలకు వెళ్లి కుటుంబాలను పోషించుకునే పరిస్థితి ఉందని గత ప్రభుత్వం 45 కోట్ల బడ్జెట్ తో నిర్మించిన ఐటి హబ్ ను నిర్మించిన ఇందూర్ జిల్లా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కడం లేదని ఐటీ హబ్ లో 680 సీటింగ్ సామర్థ్యం ఉన్న సగానికి పైగ ఖాళీలు ఉన్నాయని, కారణం ప్రముఖ పేరున్న కంపెనీలు లేకపోవడమే అని మంత్రి శ్రీధర్ బాబు ఇందూర్ జిల్లాలో ఐటి హబ్ పైన ప్రతేక దృష్టి పెట్టి లీడింగ్ కంపెనీలు తీసుకొచ్చి,అభివృద్ధి చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీలు తెరుస్తామన్నారు కానీ అభివృద్ధికి నిధులు కేటాయించిలేదని జిల్లాలో ఉన్న బోధన్ షుగర్ ఫ్యాక్టరీ,పక్కా జిల్లాలో ఉన్న ముత్యం పేట షుగర్ ఫ్యాక్టరీ తెరవడమే కాకుండా వాటి అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు. ఇందూర్ జిల్లాలో ఉన్న తెలంగాణ యూనివర్సిటీ లో నిత్యం సమస్యలే అని విద్యార్థులకు పురుగుల అన్నం పెడుతున్న పరిస్థితి ఉందని యూనివర్సిటీ మౌలిక సౌకర్యాల కల్పనతో పాటు ఇంజినీరింగ్ కళాశాల కూడా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# వరితోపాటు, ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలి

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం ఎర్రగడ్డ మండలంలోని బట్టాపూర్ గ్రామంలో రైతు కటకం సమంత కుమార్ రైతు కు చెందిన ఆరు ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలను సోమవారం రోజున ఏరుగట్ల మండల ఉద్యానవన శాఖ అధికారి రుద్ర వినాయక్, ప్రీ యూనిక్ కంపెనీ ఎయిర్ గట్ల మండల క్లస్టర్ అధికారి ప్రేమ్ సింగ్ తో పాటు, రైతు మొక్కలు నాటి ఆయిల్ పంప్ పంట సాగునుప్రారంభించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారి రుద్ర వినాయక్, ప్రీ యూనిక్ కంపెనీ క్లస్టర్ అధికారి ప్రేమ్ సింగ్ లు మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంటపై రైతులు ప్రత్యేక దృష్టి సారించి సాగు చేసి అధిక దిగుబడులు, లాభాలు పొందాలన్నారు. ఆయిల్ పామ్ పంటలను సాగు చేసే రైతులకు కేంద్ర ప్రభుత్వం ఎకరానికి 9,000 రూపాయల ను మొక్కలను, ఎరువుల కోసం 4,200 రూపాయలను అంతర పంటల పెట్టుబడి సహాయం కోసం సబ్సిడీ నాలుగు సంవత్సరాలు వరకు నేరుగా రైతు బ్యాంక్ ఖాతాలోలో ప్రభుత్వం జమ చేస్తుందని వారు తెలిపారు. గత 2022లో నాటిన ఆయిల్ పంప్ సాగు మొక్కలకు గెలలు వస్తున్నాయని, ఎదుగుదల దృష్టిలో పెట్టుకొని వాటిని రైతులతో తీసివేయిస్తున్నామని,







వచ్చే సంవత్సరం నుండి నూనె తీయడానికి ఉపయోగించుకోవచ్చు అన్నారు. వచ్చే సంవత్సరంలో నిజాంబాద్ జిల్లా సరిహద్దు గ్రామీణ పాక్పాట్ల గ్రామంలో ఆయిల్ ఫామ్ ఆయిల్ మిల్లింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు నిజాంబాద్ జిల్లా సరిహద్దు గ్రామీణ పాక్పాట్ల గ్రామంలో ఆయిల్ ఫామ్ ఆయిల్ మిల్లింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు చేసే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 15 నుండి 20 కిలోమీటర్ల దూరం చొప్పున కలెక్షన్ సెంటర్లను ఏర్పాటు చేసి, నేరుగా రైతుల నుండి సేకరిస్తామని వారు తెలిపారు. ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులకు ఏమైనా అనుమానాలు ఉంటే ఉద్యానవన శాఖ అధికారి రుద్ర వినాయక్ సెల్ నెంబర్ 8977713982 కు సంప్రదించి, ఆయిల్ పామ్ పంట సాగు చేసే రైతులు ఫోన్ ద్వారా కూడా సంప్రదించవచ్చని వారు కోరారు.

విజేత
మంగళవారం జూలై 30,2024
హైదరాబాద్

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
STAY CONNECTED
SUBSCRIBE ENABLE NOTIFICATION



# మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30 వ వార్షికోత్సవం హత్నూర, నవాబ్ పేట గ్రామాలలో జెండా ఆవిష్కరణ






అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలో ఎమ్మార్పీఎస్ 30 వ వార్షికోత్సవం సందర్భంగా హత్నూర, నవపేట్ గ్రామాలలో దేవులపల్లి మహేష్ మాదిగ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అధ్యక్షతన జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మైసగళ్ల బుచ్చంద్ర మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మైసగళ్ల బుచ్చంద్ర మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30 వ వార్షికోత్సవాన్ని హత్నూర , నవపేట్ గ్రామాల్లో ఘనంగా జరుపుకోవడం ఈ వేడుక మూడు దశాబ్దాలుగా మాదిగ సమాజం హక్కుల కోసం అంకితభావంతో పోరాడుతున్న సంస్థ ప్రత్యేక సందర్భాన్ని సూచిస్తుందని ఆయన అన్నారు. ఈ వేడుక జెండా ఎగర వేయుటతో ప్రారంభమైందని, ఇది ఏగతా, పురోగతిని ప్రతిబింబిస్తుందని, ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నాయకులు స్థానిక ప్రతినిధులు మాదిగ సమాజ సభ్యులు పాల్గొని గత మూడు దశాబ్దాలలో సాధించిన విజయాలు సవాలపై ఆలోచించారని తెలిపారు. ఈ పోరాటంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తమ సంస్థ యొక్క ప్రయాణాన్ని, మాదిగ సమాజానికి రిజర్వేషన్లు, ప్రయోజనాలను అందించడంలో పొందిన ముఖ్యమైన విజయాలను నేడు న్యాయవ్యవస్థల పరిష్కారాన్ని అడిగే ప్రయత్నాలను వివరించారు. సమాజ సాధన, న్యాయం, సమాన అవకాశాల కోసం పోరాటాన్ని కొనసాగించడంపై వారి అంకిత భవనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంధ గళ్ళ వీరయ్య మాదిగ, ఉత్తర గళ్ళ రాజు మాదిగ, దేవులపల్లి మహేష్ మాదిగ, కొండని శ్రీకాంత్ మాదిగ, దుర్గా దాస్ మాదిగ, మొగులయ్య మాదిగ, ఎల్లయ్య, గంగయ్య, అంజయ్య, నర్సింలు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వీరుపాక్ష పరిశ్రమను సందర్శించిన సిఐటియు బృందం

## గాయపడిన కార్మికులను అన్ని రకాలుగా ఆదుకోవాలి

## సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య





అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
పాష మైలారం లోని వీరుపాక్ష పరిశ్రమలో శనివారం నాడు ప్రమాదం జరిగి ముగ్గురు కార్మికులు గాయపడిన ఘటనపై ఈరోజు సిఐటియు బృందం ప్రమాదం జరిగిన ఘటన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు కే రాజయ్య మాట్లాడుతూ ఈ ప్రమాదం జరగడానికి పరిశ్రమ యజమాని నిర్లక్ష్యం వలనే ఈ ప్రమాదం జరిగిందని, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే గాయపడిన కార్మికులకు అన్ని రకాల వైద్య సౌకర్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.అన్ని రకాలుగా కూడా ఆదుకోవాలని ఆయన తెలిపారు. విరూపాక్ష పరిశ్రమలో ప్రమాదం జరగకుండా తగిన చర్యలు తీసుకోవడంలో యజమన్యం విఫలమైందని అన్నారు. గాయపడిన కార్మికులకు న్యాయం జరగకపోతే పరిశ్రమ వద్ద ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శాంత కుమార్, జైపాల్, రాజశేఖర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు నియోజకవర్గ నిరుద్యోగులకు పొంగులేటి శీనన్న కానుక

**- గ్రూప్ 2,3, ఎస్.ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ**

**- రైట్ ఛాయిస్ అకాడమీ కిరణ్ ఆధ్వర్యంలో కోచింగ్ క్యాంప్**




అక్షర విజేత నేలకొండపల్లి
కూసుమంచి : పాలేరు నియోజకవర్గంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న గ్రామీణ నిరుద్యోగులకు తెలంగాణ రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేయూతను అందించేందుకు ముందుకు వచ్చారు. రాష్ట్రంలో పోటీపరీక్షలకు అత్యున్నత శిక్షణా సంస్థ రైట్ ఛాయిస్ అకాడమీ సహకారంతో త్వరలో జరగనున్న గ్రూప్2,3 పరీక్షలతో పాటు రాబోయే పోలీస్ ఉద్యోగాలకు సంబంధించి పొంగులేటి శీనన్న నిరుద్యోగ కానుక పేరిట ఉచిత కోచింగ్ క్యాంప్ ను ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన గోడపత్రికను కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మంత్రి విడుదల చేశారు. పాలేరు నియోజకవర్గంలోని నిరుద్యోగులంతా.. ఈ శిక్షణా శిబిరాన్ని ఉపయోగించుకొని తమ కలల ఉద్యోగాన్ని సాధించేందుకు కృషిచేయాలని పొంగులేటి ఆకాంక్షించారు. గతంలో కూడా తాను ఎంపీగా ఉన్న సమయంలో రైట్ ఛాయిస్ అకాడమీ కిరణ్ సహకారంతో ఏర్పాటు చేసిన కోచింగ్ క్యాంప్ లో వందలాదిమంది ఉద్యోగాలు సాధించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి ఫ్యాకల్టీల సహకారంతో పోటీ పరీక్షల శిక్షణతో పాటు, మాక్ టెస్టులు, ఉచిత స్టడీ మెటీరియల్ ను ఈ శిక్షణా శిబిరంలో అందించనున్నట్లు తెలిపారు. పాలేరు నియోజవకర్గంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న వారంతా.. ఆగస్ట్ 9లోపు అభ్యర్థి పేరు, గ్రామం, మండలం వివరాలను 8985096699 ఫోన్ నెంబర్ కు వాట్సప్ లో పంపాలని మెండెం కిరణ్ కోరారు. వేలకు వేలు ఫీజులు కట్టి కోచింగ్ తీసుకోలేని గ్రామీణ విద్యార్థుల కోసం మంత్రి పొంగులేటి ఉచిత శిక్షణా శిబిరం ఏర్పాటు చేయడం పట్ల నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలోనే.. నిరుద్యోగుల కోసం ఉచిత కోచింగ్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్న మొదటి ప్రజాప్రతినిధి పొంగులేటి శీనన్న కావడం విశేషం.

# బిజెపిలో చేరిన కొమురవెల్లి యువకులు

అక్షర విజేత, కొమురవెల్లి: సిద్దిపేట జిల్లా బిజేపీ అధ్యక్షులు గంగాడి మోహనరెడ్డి ఆధ్వర్యంలో బిజేపీ లో చేరిన కొమురవెల్లి యువకులు గొల్లపల్లి మల్లికార్జున్ ముదిరాజ్, సార్ల హరీష్ ముదిరాజ్ వీరు గతంలో విద్యార్థి పరిషత్ లో విద్యారంగా సమస్యలపై వీరు పోరాడారు. భారతదేశాన్ని అగ్రస్థానంలో నడిపిస్తు విశ్వ గురువుగా చేయడానికి కృషి చేస్తున్న మన ప్రియతమా ప్రధాని నరేంద్రమోడీ పరిపాలనను చూసి బిజేపీ పార్టీని మరింత బలోపేతం చేయడానికి పార్టీలో చేరుతునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి తోకల ఉమారాణిగారు, జిల్లా ఉపాధ్యక్షులు బూర్గు సురేష్ గౌడ్, కొమురవెల్లి మండల ప్రధాన కార్యదర్శి ఎక్కాలదేవి మధు యాదవ్, బీజేవైఎం మండలధ్యక్షులు సానది కర్ణాకర్, నాయకులు కటకం అమరేందర్ గారు, తీగుళ్ల మహేష్, పప్పోజు రాజు చారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీ కుటుంబంలోనికి చేరిన యువకులకి కండువాకప్పి స్వాగతం పలుకుతూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని గ్రామీణ స్థాయి, మండల స్థాయి జిల్లా స్థాయి లో పార్టీని మరింత బలోపేతం చెయ్యాలని దిశ నిర్దేశించారు.



# చర్మకార కార్మికులను ఆదుకోవాలి.

## ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ




అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.
వనపర్తిలో ఏళ్లుగా రోడ్ల పక్కన చెప్పులు కుట్టే వృత్తి(చర్మకార)పై జీవిస్తున్న కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐటియూసీ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ కోరారు. వనపర్తి సిపిఐ ఆఫీసులో స్నేహ ఫుట్పాత్ వర్కర్స్ సెంటర్ లో చెప్పులు కుట్టే కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వనపర్తి పట్టణం రాజీవ్ చౌక్, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, గాంధీ చౌక్, కొత్త బస్టాండ్ తదితర ప్రాంతాల్లో రోడ్ల పక్కన ఎండవానకు కష్టాలు పడుతూ చెప్పులు కుడుతూ జీవిస్తున్నారన్నారు. ఒక్కొక్కరి రోజు ఆదాయం రూ. వంద కూడా మించటం లేదన్నారు. చాలీచాలని ఆదాయంతో దుర్భర జీవితం గడుపుతున్నారని ఆదుకోవలసిన అవసరం ఉందన్నారు. పనిముట్లు, ముడి సరుకు ( చర్మం, లెదర్ ) బ్యాంకుల నుంచి రుణం, నీడ కోసం షెడ్లు ఇవ్వాలన్నారు. చెప్పులు కుట్టే పని వల్ల త్వరగా రోగాల బారిన పడుతున్నారని, ప్రత్యేక వైద్య వసతి కల్పించాలన్నారు. ఎక్కువమందికి ఉండడానికి ఇండ్లు లేవని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు.చాలామందికి ఆసరా పింఛన్లు కూడా లేవన్నారు. ప్రతి ఒక్కరికి నెలకు రూ.6వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివిధ రకాల చెప్పుల కంపెనీలు మార్కెట్లోకి రావడంతో వారి వృత్తి పూర్తిగా దెబ్బతిన్నదని ఆదుకోవటం ప్రభుత్వ బాధ్యత అన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, నాయకులు కురుమయ్య, శాంతన్న, నజీర్, వెంకటేశ్వర్లు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అధ్వాన స్థితిలో మినీ ట్యాంక్ బండ్ లక్షలు వెచ్చించిన లాభం లేదు



అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని కమ్మరి చెరువు పై నిర్మించిన మినీ ట్యాంక్ బండ్ పరిస్థితి అధ్వాన స్థితికి చేరుకుంది. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించడం కోసం ఏర్పాటు చేసిన మినీ ట్యాంక్ పూర్తిగా బురద మయమైంది. చిన్నపాటి వర్షానికే ట్యాంక్ బండ్ పై నీరు చేరి ప్రజలకు రాకపోకలు సాగించడానికి ఇబ్బందిగా మారింది. ఉదయం,సాయంత్రం సరదాగా వాకింగ్ చేసేవారు బురద నీటితో ఇబ్బందులు పడుతున్నారు. అప్పటి ప్రభుత్వం మూడు లక్షల 52 వేల రూపాయల భారీ వ్యయంతో పనులు చేపట్టినప్పటికీ అసంపూర్తిగానే ఉంది. లక్షల వెచ్చించిన లాభం లేకుండా పోయిందని ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ట్యాంక్ బండ్ ను పునరుద్ధరించాలని, బీటీ రోడ్డు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా డీఎస్ నకార వర్ధంతి వేడుకలు

అక్షర విజేత, గోపాలపురం,
ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండల శాఖ స్వర్గీయ డిఎస్ నకారా వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండల గౌరవ అధ్యక్షులు సీతారామయ్య నకారా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ మరొక పూలమాలను వేసి నివాళులర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బండి సూర్య ప్రకాశ రావు మాట్లాడుతూ డీఎస్ నకారా పోరాట ఫలితంగా ఈరోజు విశ్రాంత ఉద్యోగులందరూ ప్రతినెల పెన్షన్ తీసుకుంటూ ప్రశాంత జీవనాన్ని గడపగలుగుతున్నారు అని కొనియాడారు. మండల అధ్యక్షులు పప్పు వెంకట రామారావు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు అందరికీ చిరస్మరణీయులు నకారాజిల్లా ప్రధాన కార్యదర్శి బండి సూర్య ప్రకాశ రావు మాట్లాడుతూ డీఎస్ నకారా పోరాట ఫలితంగా ఈరోజు విశ్రాంత ఉద్యోగులందరూ ప్రతినెల పెన్షన్ తీసుకుంటూ ప్రశాంత జీవనాన్ని గడపగలుగుతున్నారు అని కొనియాడారు. మండల అధ్యక్షులు పప్పు వెంకట రామారావు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు అందరికీ చిరస్మరణీయులు నకారా గారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈడుపుగంటి నాగేశ్వరరావు గద్దె కృష్ణారావు ఎలమాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన క్రియాశీల సభ్యత్వ నమోదు ఆగస్టు 5 వరకు పొడిగింపు...



అక్షరవిజేత,భీమవరం :
జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ నాలుగో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా జులై 29 నుండి వచ్చే నెల ఆగస్టు 5 వరకు కొనసాగింపు చేయడం జరిగింది జనసేన కార్యకర్తలు ఒక్కొక్క కార్యకర్త 500 రూపాయలు కట్టి క్రియాశీలక సభ్యత్వం తీసుకుంటే పవన్ కళ్యాణ్ మరో 1500 రూపాయలు కలిపి 2,000 రూపాయలను ఇన్సూరెన్స్ కంపెనీలకు జమ చేసి కార్యకర్తలు ప్రమాదవ శాస్తూ ఏదైనా ప్రమాదానికి గురైతే 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వచ్చేలా, ప్రమాదాల వలన ఆసుపత్రి పాలైతే 50 వేల రూపాయలు మెడికల్ పాలసీ వర్తించేలా, కార్యకర్తలకు పార్టీతో అనుసంధానం ఉండేలా ఉపయోగం పడుతుందని తెలిపారు. భీమవరం మండలం రాయలం గ్రామం జనసేన నాయకులు కూన శ్రీనివాస్ (గ్యాస్ శ్రీను) ఆధ్వర్యంలో నిర్వహించిన జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సుమారు 500 మంది సభ్యత్వం తీసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఇటు వంటి వినూత్న కార్యక్రమం కొనసాగింపు పట్ల జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తి హర్షవర్ధన్, కూన శ్రీనివాసరావు, వీరమల్లు శ్రీను, మెల్ల ప్రవీణ్, ధారా భక్తుల శ్రీనివాస్ గూసిడి సూరిబాబు,తోట నాగు,తోట శ్రీనివాస్ ,చిన్నమిల్లి ప్రతిభ భాస్కర్ రావు, శంకు సుబ్రహ్మణ్యం, కాటూరి శివశంకర్ ,పూర్ణిమ జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీరంగూడ పోచమ్మ టెంపుల్ అమ్మవారికి వెండి చీరను అందించిన నందారం కుటుంబ సభ్యులు





అక్షర విజేత పటాన్చెరువు
అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ లో ప్రతి ఏట నిర్వహించే మాదిరిగానే బీరంగూడ గ్రామస్తులు పెద్ద ఎత్తున బోనాల మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేకంగా తయారు చేయించిన వెండి చీరను వైస్ చైర్మన్ నందరం నరసింహ గౌడ్ కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అమ్మవారికి సుమారు నాలుగు కేజీల సిల్వర్ తో చేయించిన ప్రత్యేక అలంకరణ చీరను అమ్మవారికి అందించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే మాదిరిగానే పెద్ద ఎత్తున బోనాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయమని ఈ సంవత్సరం మా కుటుంబ సభ్యులందరం కలిసి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ వెండి చీరను అందించడం ఎంతో సంతోషకరమని ఆయన అన్నారు.ప్రజలందరూ ఈ బోనాల మహోత్సవాలు జరుపుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ బోనాల ఉత్సవాల్లో బీరంగూడ గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గోరింటాకు పెట్టుకుంటే ఆరోగ్యం,సౌభాగ్యం,ఆనందం

**చెన్నపద్మ జిల్లా పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షురాలు.**

**నందిమల్ల.శారద మాజీ కౌన్సిలర్.**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.
వనపర్తి ఆషాడ మాసంలో సహజ సిద్ధంగా దొరికే ప్రకృతి వరదాయని గోరింటాకు పెట్టుకుంటే మహిళలకు ఆరోగ్యం, సౌభాగ్యం, ఆనందం కలుగుతాయని వనపర్తి జిల్లా పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలు చెన్న పద్మ తెలియజేశారు. అయ్యప్ప ఆలయంలో జరిగిన గోరింటాకు పెట్టుకుందాం అనే కార్యక్రమంలో గౌరీ దేవి రుథిరాంశతో వెలసిన గోరింటాకు ఆషాడ మాసంలో పెట్టుకుంటే మహిళలకు ఆరోగ్యం ఆనందం సౌభాగ్యం కలుగుతాయని, గోరింటాకు లో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని, అరచేతిలో గర్భాశయ ప్రధాన నాడులు ఉంటాయి గోరింటాకు పెట్టుకోవడం వల్ల అధిక ఉష్ణాన్ని తగ్గించి గర్భాశయ దోషాలు బాధలు తగ్గిపోతాయని బాలింతలకు డెలివరీ తర్వాత గోరింటాకు గోరింటాకు ముద్దను ఇవ్వడం వల్ల ప్రసవం వల్ల కలిగే బాధలు తగ్గిపోతాయని తెలియజేశారు. శరీర ఉష్ణాన్ని బట్టి గోరింటా ముదురు లేదా ఆరంజ్ రంగులో పండుతుంది మందారంలా పండుతే మంచి మొగుడు వస్తాడని గన్నేరులా పండితే కలవారు వస్తారని గోరింటాకు పెట్టుకోవడం వల్ల స్త్రీ త్వపు హార్మోన్ పనితీరు చక్కగా అయి శరీరం మరింత కోమలంగా తయారవుతుంది అందమైన భర్త వస్తాడని భర్త ప్రేమగా చూసుకుంటాడని అంటారు. తలకు పట్టించి తల స్నానం చేస్తే జుట్టు ఆరోగ్యంగా కండిషనర్ గా పనిచేస్తుంది గోరింటాకును అతివలు ఆదరిస్తే ఆనందంగా ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెన్న పద్మ పద్మశాలి సంఘం వనపర్తి జిల్లా మహిళా అధ్యక్షురాలు,మాజీ కౌన్సిలర్ నందిమల్ల శారద ,గంజి రత్నమ్మ , కెంచె భాగ్యమ్మ, తిరుమల సక్కుబాయి, సారంగ శిరీష, వరకాల లక్ష్మి, చెన్న సరిత, శ్రీదేవి, స్వాతి, వనపర్తిపట్టణ పద్మశాలి సంఘం కార్యవర్గం, వనపర్తి జిల్లా పద్మశాలి సంఘం కార్యవర్గం పాల్గొనడం జరిగింది.

## మానవత్వం చాటుకున్న ఉపాధ్యాయులు విద్యార్థికి చదువుకు ఆర్థిక సహాయం




అక్షర విజేత, గోపాలపురం,
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం దూబచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు చదివి పాఠశాల స్థాయిలో 10వ తరగతి లో ద్వితీయ స్థానం సాధించిన మందపాటి రవి నాగ దుర్గారావు విద్యలో ప్రతిభావంతుడైనప్పటికీ విధి వక్రీకరించి చదువుకు దూరం అయ్యే పరిస్థితి.. లారీ నడుపుతూ తమ కుటుంబాన్ని పోషిస్తున్న రవి తండ్రి వీరబాబు అనుకోకుండా గత నెలలో శ్రీకాకుళంలో జరిగిన లారీ యాక్సిడెంట్ నందు రెండు కాళ్లు విరిగిపోయి మంచానికే పరిమితం అవడం వైద్య ఖర్చులకు కూడా ఇబ్బంది పడుతున్న సందర్భంలో తమ కుమారుడిని కాలేజీలో జాయిన్ చేసినా ఫీజు కట్టడానికి కి ఇబ్బంది పడుతున్న కుటుంబం పరిస్థితిని తెలుసుకున్న ఆ తరగతి ఉపాధ్యాయుడు బొందల శ్రీనివాసరావు ఈ విషయాన్ని పాఠశాల లోని ఇతర ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి ఆ కుటుంబాన్ని సందర్శించి విద్యార్థి తండ్రి యొక్క ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వైద్య ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా విద్యార్థికి కాలేజీ ఫీజు కట్టడానికి మరో 10 వేల రూపాయలు మొత్తంగా 20,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం ద్వారా ఉపాధ్యాయులు మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి సుమతి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు వల్ల ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదని మా పాఠశాలలో చదివిన ఏ విద్యార్థికి విద్య నిమిత్తం ఎటువంటి ఆటంకాలు ఎదురైనా తమ వంతు సహాయం అందించడానికి పాఠశాల సిబ్బంది అంతా ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. విద్యార్థి తండ్రి యొక్క ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వైద్య ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా విద్యార్థికి కాలేజీ ఫీజు కట్టడానికి మరో 10 వేల రూపాయలు మొత్తంగా 20,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం ద్వారా ఉపాధ్యాయులు మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి సుమతి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు వల్ల ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదని మా పాఠశాలలో చదివిన ఏ విద్యార్థికి విద్య నిమిత్తం ఎటువంటి ఆటంకాలు ఎదురైనా తమ వంతు సహాయం అందించడానికి పాఠశాల సిబ్బంది అంతా ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మాలతీ పద్మ ,దీప్తి , భీమా ,కౌండిన్య,సతీష్, శ్రీనివాసరావు.తది తరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం అడిగితే కఠిన చర్యలు తీసుకుంటా ఎమ్మెల్యే



అక్షర విజేత జుక్కల్ నియోజవర్గ ప్రతినిధి
కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని రెవెన్యూ కార్యాలయంలో ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే కఠిన చర్యలు తీసుకుంటానని జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రెవెన్యూ అధికారులు కొందరు లంచాలు తీసుకుంటూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విషయం నా దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ప్రజలను పీడించి లంచాలు వసూలు చేస్తున్న ప్రతి ఒక్కరి చిట్టా నా దగ్గర ఉందన్నారు. ఇకపై తమ పనితీరును మార్చుకొని ప్రజలకు బాధ్యతాయుతంగా పనులు చేయండని హెచ్చరించారు. ఇకనుండి ఎవరైనా లంచాలు తీసుకున్నారని తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటానన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజల కోసం పనిచేయాలని డబ్బు కోసం కాదన్నారు.

## శ్రీశైలం డ్యాం గేట్లు ఎత్తివేత



అక్షరవిజేత, శ్రీశైలం ప్రాజెక్ట్ :
శ్రీశైలం డ్యామ్ జలాశయానికి భారీగా వరద నీరు పోటెత్తడంతో మూడు గేట్లు ఎత్తి నాగార్జునసాగర్ కు నీటిని విడుదల చేశారు. జూరాల, సుంకేసుల నుంచి4,52,583 క్యూసెక్కుల వరద వస్తోంది. శ్రీశైలం డ్యాంకు వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో ఇరిగేషన్ అధికారులు సోమవారం సాయంత్రం 6, 7, 8, గేట్లను పది అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేశారు. ఒక్కొక్క గేటు నుంచి 27 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 879.90 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 184.27 టీఎంసీలుగా నీటి నిల్వ ఉంది.కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగిస్తున్నారు.నాగార్జునసాగర్ కు 76,056 క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది.

## ఢిల్లీ ఏఐసిసి భవన్ ముందు మూడవ రోజుకు చేరుకున్న ఆందోళన కార్యక్రమం




అక్షరవిజేత, దేవరకొండ
లంబాడి గిరిజనులకు గిరిజన మంత్రి పదవి ఇవ్వాలని గిరిజన జేఏసీ అశోక్ రాథోడ్, బాబురామ్ నాయక్, లకపతి నాయక్, శివ నాయక్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం మూడవ రోజుకు చేరుకుంది. సోమవారం ఢిల్లీలోని ఎ ఐ సి సి కార్యాలయం వద్ద గిరిజన లంబాడి జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష సోమవారం కూడా కొనసాగింది. తండాలు అభివృద్ధి చెందాలంటే గిరిజనులకే గిరిజన మంత్రి పదవి ఇవ్వాలని ప్లేకాడ్ లతో నిరసన కార్యక్రమం చేస్తున్నామని నంగావత్ భాస్కర్ నాయక్ తెలిపారు గిరిజన లంబాడి లకు రాష్ట్ర క్యాబినేట్లో మంత్రి పదవి ఇచ్చేవరకు మా ఉద్యమాన్ని కొనసాగిస్తామని లంబాడి సంఘాల జేఏసీ తెలిపారు



అక్షర విజేత NEWS

SUBSCRIBE ENABLE NOTIFICATION

విజేత

మంగళవారం జూలై 30,2024

హైదరాబాద్

# కోడిగుడ్డు నిమ్మరసం ద్రావణంపై అవగాహన సదస్సు ..




అక్షరవిజేత,భీమవరం :
కోడిగుడ్డు నిమ్మరసం మొక్కల ఎదుగుదలకు పనిచేస్తాదని పకృతి వ్యవసాయ జిల్లా కోఆర్డినేటర్ అరుణ కుమారి అన్నారు. వీరవాసరం మండలం నౌడూరు గ్రామంలో కోడిగుడ్డు నిమ్మరసం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కోడిగుడ్డు నిమ్మరసం తయారుచేసి ఎస్ హెచ్ జి మహిళలకు, రైతులకు వివరించారు. ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ.. కోడిగుడ్లు, నిమ్మరసం ద్రావణం మొక్క ఆరోగ్యంగా పెరుగుటకు కావలసిన ప్రోటీన్లను అందిస్తుంది. ఈ ద్రావణాన్ని పంటలలో పిచికారీ చేయడం వలన పంటల నాణ్యత పెరుగుతుంది అని చెప్పారు. పండ్ల తోటలలో ఉపయోగించడం వలన పండ్ల నాణ్యత పెరుగుతుంది అని, పూత, పిందె నిలబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ పి.దేవి నాగరాజు, పి. సర్వేశ్వరరావు, కే నాగరాజు, జి నవీన్ కుమార్, బి శ్రీనివాసరావు, మురళి కుమారి, టి సతీష్ కుమారి, బి వరలక్ష్మి, కే అంబేద్కర్ ఎస్ ఎస్ జి మహిళలు, రైతులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ మొగులయ్య మృతి బాధాకరం

**మొగులయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

విజేత మోమిన్ పెట్
మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడేల మొగులయ్య మృతి బాధాకరమని మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. సోమవారం మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్య మొగులయ్య భౌతిక కాయానికి నివాళు లర్పించారు. మొగులయ్య మూడు పర్యాయాలు సర్పంచ్ గా ప్రజలకు సేవ చేశారని వారు అన్నారు. ఒకసారి జెడ్పిటిసి గా చేసి కాంగ్రెస్ పార్టీ విడవకుండా తన జీవితకాలం మొత్తం పార్టీ కోసం పనిచేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర సమయంలో కూడా రాజశేఖర్ రెడ్డికి వెన్నంటే ఉంటూ మంచి పేరు సంపాదించాడు. తన రాజకీయ మిత్రులైనటువంటి కాలే యాదయ్య, సంజీవరావు మీరు ముగ్గురు తనకు మంచి మిత్రులుగా ఉంటూ వచ్చారు. మాజీ ఎమ్మెల్యే భార్య పేరు మధురవేణి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ వారి కుమారుడైనటువంటి శ్రీకాంత్ కు మనో ధైర్యాన్ని ఇచ్చారు.

# జూలై 30 న రైతు రుణమాఫీ రెండవ విడత విడుదల... జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.



అక్షర విజేత సంగారెడ్డి
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ రెండవ విడత నిధులను ప్రభుత్వం జూలై 30న ఉదయం 12 గంటలకు ' తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ ప్రాంగణం నుండి రెండో విడత రుణమాఫీ విడుదల కార్యక్రమాన్ని లంచానంగా ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.
జూలై 30న ఉదయం 12 గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధుల, రైతుల, అధికారుల సమక్షంలో రెండో విడత రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందని అన్నారు.
రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో రైతులు, ప్రజాప్రతినిధులు అధికారులు వ్యవసాయ శాఖ సిబ్బంది సహకార శాఖ సిబ్బంది బ్యాంక్ సిబ్బంది పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో రుణమాఫీ లబ్ధిదారులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు

# న్యాయ స్థానాలలో రిజర్వేషన్లు అమలు చేయాలి

**-జేఎంఎం జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్**
**-ఆగస్టు 7 8 9 తారీకులలో నిర్వహించే చలో ఢిల్లీ ని విజయవంతం చేయండి**



అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధిబీ
న్యాయస్థానాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండల అధ్యక్షుడు అనపర్తి నాగేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన భాస్కర్ సంఘం జిల్లా అధికార ప్రతినిధి చిట్టమల్ల మహేష్, టిఎంజేఏ జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్ తో కలసి మాట్లాడుతూ.. జాతీయస్థాయిలో మాల,మహార్ అనుబంధ కులాల సంక్షేమ కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దళితులను విచ్ఛిన్నం చేసే కుట్రలను మానుకోవాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ను అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. బీసీలకు చట్టసభలో రిజర్వేషన్ చట్టం తీసుకురావాలన్నారు. రాజ్యాంగాన్ని అమలు చేసే పాలకులు కరెన్సీ నోటు పై అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని కోరారు అనేక జాతీయ స్థాయి డిమాండ్ల పరిష్కారం కోసం జాతీయ మాల మహానాడు ఢిల్లీ వేదికగా గొంతెత్తి పోరుబాటకు సిద్ధమైందన్నారు.ఆగస్టు7,8,9 తారీఖులలో దేశ రాజధాని ఢిల్లీ లో సామాజిక చైతన్య దీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రజాస్వామ్యవాదులు, అంబేద్కర్ వాదులు మాల బిడ్డలు బీసీలు పెద్ద ఎత్తున హాజరై చలో ఢిల్లీని విజయవంతం చేయాలని కోరారు.ఆగస్టు 1న మహబూబాబాద్ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి జిల్లాలో ఉన్న మాలలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు పట్టణ అధ్యక్షుడు గార అనిల్,జిల్లా ప్రచార కార్యదర్శి చదల యాకాంతం,మాల యువత జిల్లా నాయకులు ఎనమాల రాకేష్,నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ స్థానిక యనమల శ్రీనివాస్ కిరణ్ రాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# డయల్ 100 కాల్స్ కి తక్షణమే స్పందించి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకోవాలి

**-శాంతిభద్రత పరిరక్షణ ధ్యేయంగా ప్రతీ ఒక్కరి పని చేయాలి**

**-పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలి**

**-సైబర్ మోసాల పై ప్రజలకు అవగాహన కల్పించాలి**

**-ఇన్వెస్టగేషన్ పూర్తి ఆధారాలతో పారదర్శకతతో చేసి నేరస్తులకు శిక్ష పడే విధంగా పనిచేయాలి**

**-సుధీర్ రాంనాధ్ కేకన్ (ఐపిఎస్)**





అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధిబీ
మహబూబాబాద్ జిల్లా పరిధి పోలీస్ అధికారులతో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ (ఐపిఎస్) యు ఐ కేసులు, గ్రేవ యు ఐ లాంగ్ పెండింగ్ లో కేసుల పరిష్కారం, (ఎస్సీ,ఎస్టీ) యు ఐ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, పొక్సో కేసుల పరిష్కారం, గుడుంబా, (ఎన్ డి పి ఎస్) యాక్ట్ కేసుల, (ఎన్ హెచ్ ఆర్ సి), (ఎస్ హెచ్ ఆర్ సి) మరియు సైబర్ క్రైమ్, షీ టీమ్స్, అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. ప్రతి సిడి ఫైల్ ను, అందులో ఉన్న డాక్యుమెంట్స్ ను పరిశీలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవాలన్నారు. ప్రతి ఫైల్ లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సిడి ఫైల్ పొందుపరచాలని, నేర చేదన కంటే, నేర నివారణ చాలా ముఖ్యమని తెలిపారు. శాంతిభద్రతల సంరక్షణలో అలసత్వానికి తావివ్వొద్దని, పోలీస్ స్టేషన్ లలో బాధితులు ఇచ్చే ఫిర్యాదుల ఆధారంగా ఎంక్వైరీ చేసి చట్ట పరిధిలో వెంటనే కేసులు నమోదు చేసి వెంటనే సమస్య పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలి. ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ (ఐపిఎస్) అధికారులకు సూచించారు. ప్రతి నేరస్థునికి శిక్ష పడేలా కేసులను పక్కా ఆధారాలతో నమోదు చేయాలని సూచించారు. విచారణ వెంటనే పూర్తి చేసి కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖాలు చేయాలనీ విచారణలో 'పారదర్శకత పాటించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతికన పరిష్కరించాలి. నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ తో పాటు సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకోవాలి అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తో పాటు డ్రగ్స్ డ్రైవ్స్ కూడా నిర్వహించాలి. పెట్రోలింగ్ వాహనాలతో సిబ్బంది నేరం జరిగిన వెంటనే స్పందించాలని సూచించారు. నేర చరిత్ర ఉన్న కేడిలు, డీసీలు, సస్పెక్ట్ షీట్లు ఉన్నవారి ఇళ్లను తనిఖీ చేయాలని, పోలీస్ స్టేషన్ లలో ఫంక్షనల్ వర్టికల్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రతి వారం కోర్టు డ్యూటీ అధికారులతో సమావేశం నిర్వహించాలన్నారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు.వాహనాలు కండిషన్ లో ఉంచుకోవాలని అన్నారు. వాహనాలు ఇన్స్పెక్షన్ నిర్వహించారు.భూ, సివిల్ కేసుల్లో ఎస్ఓపి ప్రకారం పారదర్శకంగా విచారణ చేపట్టాలన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు పోలీస్, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పనిచేయాలి. పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల విక్రయాలతో పాటు రవాణాకు పాల్పడుతున్న వారిపై నజరు పెట్టాలని, ముఖ్యంగా గంజాయితో పాటు నిషేధిత పొగాకు ఉత్పత్తులను అమ్మకాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై పీడీ యాక్ట్ క్రింద నమోదు చేయాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ అధికారులకు సూచించారు.

# ఘనంగా డీఎస్ నకార వర్ధంతి వేడుకలు

అక్షర విజేత, గోపాలపురం,
ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండల శాఖ స్వర్గీయ డిఎస్ నకారా వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండల గౌరవ అధ్యక్షులు సీతారామయ్య నకారా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ మరొక పూలమాలను వేసి నివాళులర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బండి సూర్య ప్రకాశ రావు మాట్లాడుతూ డీఎస్ నకారా పోరాట ఫలితంగా ఈరోజు విశ్రాంత ఉద్యోగులందరూ ప్రతినెల పెన్షన్ తీసుకుంటూ ప్రశాంత జీవనాన్ని గడపగలుగుతున్నారు అని కొనియాడారు. మండల అధ్యక్షులు పప్పు వెంకట రామారావు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు అందరికీ చిరస్మరణీయులు



నకారా గారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో

# మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు

## ఏపీలో అరాచక పాలన సాగిస్తున్న టిడిపి ప్రభుత్వం , మాజీ ఎమ్మెల్యే కాటసాని

అక్షర విజేత బనగానపల్లె,
నంద్యాల జిల్లా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో పాతవిగా అరాచక పాలన తెలుగుదేశం పార్టీ సాగిస్తుందని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన 45 రోజుల్లోనే మరో బీహార్ ని తలపించేటట్లు అధికార పార్టీ నాయకులు చేయడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలోని వినుకొండలో జరిగిన విధ్వంసకర అతికిరాతక హత్యను, రాష్ట్రంలో వైయస్సార్ పార్టీ నాయకుల కార్యకర్తల మీద దాడులకు నిరసనగా దేశ వ్యాప్తంగా తెలిసేటట్లు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వైఎస్ఆర్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరసన చేపట్టడం జరిగిందని చెప్పారు. వైయస్సార్ పార్టీ చేపట్టిన నిరసన దీక్షకు దేశంలోని పలు పార్టీల ఎంపీలు ప్రతినిధులు పాల్గొని సంఘీభావం తెలపడం జరిగిందని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్లోని ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను అమలు కాని హామీలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అధికారంలోకి వచ్చిన తర్వాత సాక్షాత్ అసెంబ్లీలోని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాల అమలుపై దిగ్భ్రాంతి వ్యక్తం చేయడమే కాకుండా హామీలు అమలు కష్టమంటూ ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మీపై ఉందంటూ అసెంబ్లీలో చెప్పడం జరిగిందని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలను అమలు చేసేంతవరకు ప్రజల పక్షాన వైయస్సార్ పార్టీ తరపున పోరాటం చేస్తామని చెప్పారు. అలాగే తల్లికి వందనం సంక్షేమ పథకం ద్వారా చదివే ప్రతి విద్యార్థికి 15000 రూపాయలు ఇస్తామని చెప్పి పథకానికి కాలయాపన చేయడం సరి కాదని చెప్పారు. అలాగే రైతులకు 20వేల రూపాయలు ఇస్తామని చెప్పినా చంద్రబాబు నాయుడు రైతు పెట్టుబడి కి అందించడానికి ఇంకా విధివిధానాలే అమలు చెయ్యకపోవడం విడ్డూరంగా ఉందని తెలియజేశారు. అదే వైయస్సార్ పార్టీ ప్రభుత్వంలో నాలుగు సంవత్సరాల కాలంలో



43 లక్షల తల్లుల ఖాతాల్లోకి 26, 067 కోట్ల రూపాయలు నేరుగా విద్యార్థి తల్లుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని చెప్పారు. సూపర్ సిక్స్ అంటూ అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు సింగిల్ రన్ కూడా చెయ్యకపోవడం విస్మయానికి గురిచేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక ఆకృతిలకు రాష్ట్రం పారిశ్రామికంగా వెనకబడిపోయిందని రాష్ట్రంలో పరిశ్రమలు రావాలంటే పెట్టుబడిదారులు ప్రశాంత వాతావరణం ఉండాలని అలా కాకుండా మరో బీహార్ లాగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత చెయ్యడం జరిగిందని చెప్పారు సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు నాయుడు సంపద సృష్టి విఘాతానికి పాల్పడుతున్నాడని చెప్పారు. ఏది ఏమైనా రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలను తెలుగుదేశం పార్టీ అమలు చేయాలని అలా చేయని పక్షంలో ప్రజల పక్షాన వైయస్సార్ పార్టీ పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని మీడియాకు తెలియజేశారు

# నూతన టెక్నాలజీతోనే ఉద్యోగ అవకాశాలు!

అక్షరవిజేతభీమవరం :
నూతన టెక్నాలజీ అధ్యయనం తోనె ఉద్యోగ అవకాశాలు అందుకోగలరని ప్రముఖ సాఫ్ట్వేర్ సంస్థ బోధ సాఫ్ట్వేర్ టెక్నాలజీస్ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ పృథ్వీ తేజ్ అన్నారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు " కాంపిటేటివ్ కోడింగ్" అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహిస్తున్నారు. సోమవారం జరిగిన ప్రారంభ కార్యక్రమానికి సిఎస్సి హెడ్ డాక్టర్ వి చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బోధ టెక్నాలజీస్ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ పృద్వీతేజ్ మాట్లాడుతూ సాఫ్ట్వేర్ కంపెనీలు సమస్యను వేగంగా సమర్థవంతంగా తక్కువ సమయంలోనే పరిష్కరించగల నైపుణ్యం ఉన్న వారిని ఉద్యోగాలకు తీసుకొంటుందని దీనిని విద్యార్థి లోకం గమనించాలని అయిన సూచించారు. కాంపిటేటివ్ కోడింగ్ లో నూతన అంశాన్ని చాలెంజిగా తీసుకొని తక్కువ సమయంలో దానిని పరిష్కరించవచ్చు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణం రాజు మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో డిగ్రీ తో పాటు నూతన టెక్నాలజీని కూడా అధ్యయనం చేసి ఆత్మ విశ్వాసంతో బయటికి వెళ్తేనే కాంపిటేటివ్ ప్రపంచంలో ఉద్యోగాలు అందుకోగలరని




అయన నొక్కి చెప్పారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ వి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థు లకు ,స్టాఫ్ కు ఎప్పటికప్పుడు యాజమాన్యం లేటెస్ట్ టెక్నాలజీస్ ని అందించడం వలన కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులు గత ఏడాదిలో కూడా అత్యధిక వేతనముతో ఉద్యోగాలు పొందారని ఆయన గుర్తు చేశారు. ప్రతి విద్యార్థి దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎంఎల్ కోఆర్డినేటర్ డాక్టర్ జి ఎన్ వి జి శిరీష ,ఏ ఎల్ లావణ్య ,పి సరోజ, జీవన సుజిత ,జానకి దేవి , అంజని క్రాంతి, జాహ్నవి ,మౌనిక తో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో వర్క్ షాప్ లో పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారిని తక్షణమే ఆదుకుంటాం ఎమ్మెల్యే అంజిబాబు...

**-గత ఎమ్మెల్యేలా జేబుల్లో కాకుండా నేరుగా లబ్ధిదారులకే చేకూరుస్తున్నాం...**

**-పునరావాస కేంద్రాల్లోని 32 మందికి రూ 96 వేలు, 444 మందికి 11,110 కేజీల బియ్యం, 444 కేజీల నిత్యావసర వస్తువులు అందజేత...**

అక్షరవిజేత,భీమవరం :
కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలబడతామని, ఆపదలో ఉన్నవారిని తక్షణమే ఆదుకుంటాం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో పునరావాస కేంద్ర వాసులకు 32 మందికి రూ 3 వేలు చొప్పున రూ 96 వేలు, 444 మందికి ఒక్కొక్కరికి 25 కేజీల చొప్పున 11,110 కేజీల బియ్యం, కేజీ చొప్పున 444 కేజీల ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, అయిల్, కందిపప్పులను ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎమ్మెల్యేలా జేబుల్లో కాకుండా నేరుగా లబ్ధిదారులకే అన్ని చేకూరుస్తున్నామని, గతంలో ఎవ్వరూ కూడా పునరావాస కేంద్రంలో వారికీ ఈ విధంగా సహకారం అందించలేదని అన్నారు. అధిక వర్షాలతో ఎర్రకాలువ పొంగి యనమదుర్రు డ్రెయినేజీకి వరద వస్తుందని, దీంతో పట్టణంలోని 2,29,38,39, కొమరాడలోని ఇళ్లలోకి నీరు వస్తుందని, వీళ్ళకి పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వెంటనే ఎన్ డిఎ ప్రభుత్వం స్పందించి వారికీ తక్షణ సహాయం అందించిందని అన్నారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు మాట్లాడుతూ కష్టంలో ఉన్నవారిని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో నిత్యావసర వస్తువుల పంపిణీ చేయడం జరిగిందన్నారు. 444 మందికి బియ్యంతోపాటు నిత్యావసర సరుకులను అందిస్తున్నామని అన్నారు. తహశీల్దార్ లంక శివకుమార్




మాట్లాడుతూ 2వ వార్డులోని 32 మందికి రూ 3 వేలు చొప్పున రూ 96 వేలు, 2వ వార్డులో 225, 29వ వార్డు ముగ్గురు, 38వ వార్డు 109, 39వ వార్డు 103, కొమరాడ నలుగురు మొత్తం 444 మందికి 25 కేజీల చొప్పున 11,110 కేజీల బియ్యం, కేజీ చొప్పున ఉల్లిపాయలు (444 కేజీలు), బంగాళాదుంపలు (444 కేజీలు), అయిల్ (444 కేజీలు), కందిపప్పు (444 కేజీలు) లను అందించామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గ్రంధి పవన్, ఆర్ఐ రాఘవ్ రాజు, సురేష్, విఆర్వో శ్యామలరావు, జనసేన పట్టణ అధ్యక్షులు చెన్నమల చంద్రశేఖర్, వబిలిశెట్టి రామకృష్ణ, ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వర రావు, మద్దుల రాము, గంటా త్రిమూర్తులు, ముచ్చకర్ల శివ, లంకి శ్రీనివాస్, కొండ్రు శ్రీనివాస్, రాట్నాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# షాబాద్ లో ఘనంగా బోనాలు

అక్షర భారతి షాబాద్:
మండల కేంద్రంలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది.గ్రామంలోని నలుమూలల నుండి వివిధ కాలని వాసులు నలుమూలల నుండి బోనాలు, డప్పుల,వాయిద్యాలతో,పొతురాజుల విన్యాసాలతో ఊరేగింపుగా వెల్లి బొడ్రాయి చుట్టూ ప్రదక్షిణ చేసి పోచమ్మ ఆలయానికి వెళ్ళడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు వీక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కల్వకొల్లు వెంకటయ్య,దండు రాహుల్,జడల రాజు, గంధం గౌరిశ్వర్, చంద్రయ్య, సత్యం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హైతాబాద్ లో ఘనంగా బోనాల ఉత్సవాలు పాల్గొన్న మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి



అక్షర భారత షాబాద్ :
హైతాబాద్ గ్రామంలో బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాశ్ రెడ్డి పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్న నరసింహారెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ కావలి మల్లేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సూద యాదయ్య, మండల కో ఆప్షన్ మాజీ సభ్యుడు ఎండి షాన్ పాషా, మాజీ సర్పంచ్ దర్శన్, నాయకులు కొండరాజు గౌడ్, సురేష్ గౌడ్, భూపాల్ రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బాధితుడికి తిరిగి అప్పగించిన ఎస్ఐ మధుబాబు.




అక్షర విజేత బోనకల్ :
నేడు సెల్ ఫోన్ అనేది మన జీవితంలో భాగమయింది. అలాంటి సెల్ ఫోను పోగొట్టుకుంటే మనకు కావలసిన వారి ఫోన్ నెంబర్లతో పాటు, అందులో నిక్షిప్తమై ఉన్న మధుర జ్ఞాపకాలు కూడా పోగొట్టుకుంటాం. అలా సెల్ ఫోన్ పోగొట్టుకొని బాధపడే వారి కోసం తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో కొత్త యాప్ ని క్రియేట్ చేసి పోగొట్టుకున్న సెల్ ఫోన్లను ట్రేస్ చేయడం జరుగుతుంది.మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీకి చెందిన ప్రజా పాలన దినపత్రిక విలేఖరి భూక్య శ్రీను కుమారుడు హైదరాబాదులోని ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతూ పరీక్ష రాసే సమయంలో పరీక్ష కేంద్రం బయట తన బ్యాగులో సెల్ఫోన్ ఉంచగా అది చోరీకి గురైంది, దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగినది. పోలీస్ పోర్టల్ సిఐఈఆర్ మొబైల్ ట్రేసింగ్ యాప్ ద్వారా బాధితుడి సెల్ ఫోన్ ట్రెస్ చేసి సోమవారం బోనకల్ ఎస్ఐ మధుబాబు చేతుల మీదుగా బాధితుడికి అందజేయడం జరిగినది. తను. ఈ సందర్భంగా ఎస్ఐ మధుబాబు మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిఐఈఆర్ యాప్ ద్వారా పోగొట్టుకున్న లేక దొంగలించిన సెల్ ఫోన్లను ట్రేస్ చేసి బాధితులకు అప్పగించడం జరుగుతుందని, సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ఆన్లైన్ ద్వారా చలానా రూపంలో చెల్లించి ఆ రసీదుతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం ద్వారా వారి సెల్ ఫోన్ లను ట్రేస్ చేయడం జరుగుతుందని తెలిపారు. తను పోగొట్టుకున్న సెల్ ఫోన్ తిరిగి తనకు దక్కటంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సువర్ణ బాబు, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, కంప్యూటర్ ఆపరేటర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అవస్థలు పడుతున్న గ్రామస్తులు అస్తవ్యస్తంగా రోడ్డు పనులు

### ప్రభుత్వాలు మారిన ప్రజల బాధలు పట్టించుకునే నాధుడే లేడు అమ్ముల బాల నర్సయ్య



అక్షర విజేత కొండపాక
సిద్దిపేట రింగ్ రోడ్డు నిర్మాణంలో భాగంగా బందారం గ్రామంలోని అసంపూర్తిగా రోడ్డు నిర్మాణం ఇబ్బంది పడుతున్న ప్రజలు వాహనదారులు. కొండపాక మండలం బందారం గ్రామంలో రింగ్ రోడ్డు నిర్మాణంలో భాగంగా అసంపూర్తిగా రోడ్డు నిర్మించడంతో ప్రజలు వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామస్తులు, సిపిఎం మండల కార్యదర్శి అమ్ముల బాల నర్సయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా పోయినా మారుమూల గ్రామాల్లో ఉండే ప్రజలు వాహనదారులు ఎంత ఇబ్బంది పడ్డా కూడా పట్టించుకునే నాధుడే లేరు ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉంది బందారం గ్రామస్తులు పడే ఇబ్బందులు వర్ణనాహితంగా ఉన్నాయని మండిపడ్డాడు. సిద్దిపేట రింగ్ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టిన కాంట్రాక్టర్ను అడిగితే పొంతలు లేని సమాధానాలు చెబుతు విషయాన్ని పట్టించుకోవడంలేదని ప్రభుత్వం కూడా ఇలాంటి వారిపై చర్యలు తీసుకోకుండా ఉండడంతో వారి లోపాయిస్తి ఒప్పందాలే కారణం అంటూ ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ పై ప్రభుత్వము తగు. చర్యలు తీసుకుని బంగారం రోడ్డు ఊర చెరువు నుండి పాఠశాల వరకు గ్రామం మధ్యలో రోడ్డు నిర్మించాలని అన్నారు.
నిర్మించకపోవడం వల్ల గ్రామస్తులు ఇబ్బందులకు గురి కావడంతో పాటు మోటార్ సైకిల్ పై వెళ్లే వాహనదారులు కంకర రాళ్లు తగిలి కింద పడిపోవడంతో కాళ్లు చేతులు విరిగి దావకానల చుట్టూ తిరిగే పరిస్థితి నెలకొంది. పైగా వర్షాకాలం మొత్తం బురదతో, నీటి గుంటలతో నిండి ఉన్నాయి. వెంటనే రోడ్డు పనులు చేపట్టే విధంగా ప్రభుత్వము తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్తులను సమీకరించి ఆందోళన కార్యక్రమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కొమురయ్య మల్లేశం యాదయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మొగులయ్య మృతి బాధాకరం

### మొగులయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య





అక్షర,విజేత మోమిన్ పెట్
మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడేల మొగులయ్య మృతి బాధాకరమని మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. సోమవారం మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్య మొగులయ్య భౌతిక కాయానికి నివాళు లర్పించారు. మొగులయ్య మూడు పర్యాయాలు సర్పంచ్ గా ప్రజలకు సేవ చేశారని వారు అన్నారు. ఒకసారి జెడ్పిటిసి గా చేసి కాంగ్రెస్ పార్టీ విడవకుండా తన జీవితకాలం మొత్తం పార్టీ కోసం పనిచేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర సమయంలో కూడా రాజశేఖర్ రెడ్డికి వెన్నంటే ఉంటూ మంచి పేరు సంపాదించాడు. తన రాజకీయ మిత్రులైనటువంటి కాలే యాదయ్య, సంజీవరావు మీరు ముగ్గురు తనకు మంచి మిత్రులుగా ఉంటూ వచ్చారు. మాజీ ఎమ్మెల్యే భార్య పేరు మధురవేణి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ వారి కుమారుడైనటువంటి శ్రీకాంత్ కు మనో ధైర్యాన్ని ఇచ్చారు.

# బిజెపి మతోన్మాద భావాజాలాన్ని ఓడించాలి

### బీజేపీపై రాజకీయ, ఆర్థిక విమర్శలతో ఆగిపోతే కుదరదు.

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ.



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.
వనపర్తిబీ సిపిఎం జిల్లా విస్తృత సమావేశం వనపర్తి పట్టణంలో దాచే లక్ష్మయ్య ఫంక్షణ హాల్లో ఈరోజు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, బాల్ రెడ్డి అధ్యక్షతనలి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ మాట్లాడుతూలి హిందూ రాష్ట్ర స్థాపనే బీజేపీ అసలు లక్ష్యమని, ప్రస్తుతం దేశంలో మతోన్మాదం, మూఢనమ్మకాలు పెచ్చరిల్లుతున్నాయని చెప్పారు. దీనికి బీజేపీ ప్రతినిధిగా ఉందన్నారు. బీజేపీ విధానాలు, నినాదాలు పరిశీలించాలన్నారు. దానికి అధికారంలో ఉండటం మాత్రమే లక్ష్యం కాదని చెప్పారు. హిందూ రాష్ట్ర స్థాపనకు అధికారాన్ని ఒక సాధనంగా ఉపయోగించు కుంటుందని తెలిపారు. కొన్ని పార్టీలు అధికారంలోకి రావాలనే లక్ష్యంతో పనిచేస్తాయని తెలిపారు. బీజేపీ మాత్రం మనుస్మృతి చట్టాలను అమలు చేసేందుకు కృషి చేస్తున్నదని చెప్పారు. హిందూత్వ మంటే.. హిందూత్వ సిద్ధాంతాన్ని రక్షించటమని కొందరు పొరపడుతున్నారన్నారు. వాస్తవంగా దాని భావం మరో రకంగా ఉందన్నారు. హిందూత్వ సిద్ధాంతం అంటే సనాతన ధర్మాన్ని రక్షించటమని చెప్పారు. మనువాదమే సనాతన ధర్మమన్నారు. కులవాదాన్ని రక్షించి, నిచ్చెన మెట్ల కుల సిద్ధాంతాన్ని అమలు చేయటమేనని చెప్పారు. మనుస్మృతి చట్టాల ప్రకారం పురుషాధిక్యత ఒక ధర్మమని గుర్తు చేశారు. స్త్రీ, పురుషుల మధ్య అసమానతలు, ఆధిపత్య భావాజాలం గురించి మాట్లాడటమంటే ఆ చట్టాన్ని ధిక్కరించటమేనని తెలిపారు. రిజర్వేషన్లు ఎత్తేయాలని వారు ఆలోచిస్తున్నారని చెప్పారు. అయితే తమ లక్ష్యాలను నెరవేర్చటానికి అంబేద్కర్ అధ్యక్షతన రూపొందించిన రాజ్యాంగం ఆటంకంగా ఉందన్నారు. అందుకే మొన్నటి ఎన్నికల్లో 370 సీట్ల లక్ష్యంగా ప్రచారం సాగించారని చెప్పారు. అదనుకున్నట్టు రాజ్యాంగాన్నే తొలగిస్తే..దేశం దేశంగా ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రమాదాన్ని 20ఏండ్ల నుంచి చెబుతూనే ఉన్నామన్నారు. అయినా అది రోజు రోజుకు పెరుగుతుందని చెప్పారు. దీనికి కారణమేంటో విశ్లేషించాలన్నారు. రాజకీయ, ఆర్థిక విధానాలపై మాత్రమే విమర్శలు చేస్తే సరిపోదని చెప్పారు. దాని భావాజాలాన్ని ఓడించాలన్నారు. సాంస్కృతిక, సామాజిక, విద్యా రంగాల్లో కృషి పెరగాలన్నారు. ప్రత్యామ్నాయ భావాజాలంతో పని చేయాలని సూచించారు. ప్రత్యామ్నాయ సంస్కృతే సమాజ అభివృద్ధికి మార్గమని చెప్పారు. నేడు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందుతున్నప్పటికీ మనుస్మృతి ఆధారంగా మూఢ నమ్మకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న వైనాన్ని నైపుణ్యంతో, వాస్తవాల ఆధారంగా ప్రజలకు అర్థం చేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, బాల్ రెడ్డి, మేకల ఆంజనేయులు, పార్టీ సీనియర్ నాయకులు మహమూద్, నాగిరెడ్డి, జిల్లా నాయకురాలు ఉమా, పట్టణ కార్యదర్శి డి కురుమయ్యలి తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాలకు పేరెంట్స్ కమిటీలు ప్రాణవాయువు లాంటివి: కోట లోకేష్



అక్షర విజేత ఎర్రుపాలెం:
ఖమ్మం జిల్లాలోని అన్ని మండలాల టిజిపిఏ కమిటీలను ఆగస్టు నెల మొదటి వారంలో అలసత్వం వహించకుండా పూర్తిచేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లాల ఇన్చార్జి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటా లోకేష్ ఆదేశించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే పూర్తి చేసుకున్న కమిటీలు మండలాల పరిధిలో గురుకులాల్లో ఉన్న సమస్యల మీద దృష్టి సారించాలని ఆ మండల పరిధిలో ఉన్న జిల్లా కమిటీ సభ్యుల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని త్వరత గతిన కమిటీలు పూర్తి చేసే విధంగా కృషి చేయాలి అన్నారు. తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ ( టి జి పి ఏ) కమిటీ బాధ్యత కలిగిన వారిని నియమించుకోవాలని గురుకులాల పేరెంట్స్ కమిటీలు విద్య వ్యవస్థకు ప్రాణం వాయువు లాంటివని కోట అన్నారు.సభ్యులు ఎంత బాధ్యతగా ఉంటే గురుకులాల వ్యవస్థ పటిష్టంగాను సమస్యలు ఉత్పన్నం అవవన్నారు. పిల్లలకు నాణ్యమైన విద్య,వైద్యం, పౌష్టికాహారం,పరిశుభ్రమైన పరిసరాలు,ఆహ్లాదకరమైన వాతావరణ ఉండేలా బాధ్యత వహించాలన్నారు.వర్షాకాలం వ్యాధులు ప్రబలకుండా పిల్లలకు అవగాహన కలిగించి సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారం మార్గాన్ని చూపాలన్నారు.సమస్య వచ్చే కంటే సమస్య రాకముందే తగు చర్యలు తీసుకుంటే ఆరోగ్యకరమైన జీవితం అందించిన వారం అవుతామన్నారు .ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా ఇన్చార్జి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటా లోకేష్, జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పొట్ట పెంజర చిట్టిబాబు, వీరస్వామి, పరకాల విజయ్ కుమార్,జిల్లా టిజిపిఏ కమిటీ ఉపాధ్యక్షులు ముత్యాల, పోతుల సుదర్శన్,జిల్లా టి జి పి ఏ కమిటీ జాయింట్ సెక్రెటరీ వెంకట్రావు,లక్ష్మీప్రసన్న,ఖమ్మం జిల్లా కమిటీ సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి అనిల్ కుమార్,జిల్లా కమిటీ సభ్యులు సురభిమధు, చందు, వర్మ, చప్పిడి వెంకట్రావు, కోటేశ్వరరావు,బానోత్ సైదులు, వెంకట్,మిమిక్రీ సుధాకర్,అన్ని మండలాల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బాబురావు, రవి, దర్శి కిరణ్ ,వెంకట్ కమిటీ సభ్యులు పేరెంట్స్ పాల్గొన్నారు

## గద్వాలలోని కె ఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆత్మీయ సమ్మేళన సంచలన సభ విజయవంతమైంది



అక్షర విజేత గద్వాల్ టౌన్
ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో విఫలమైందని ఈ ఎనిమిది నెలల కాలంలోనే ప్రజలు ఎన్నో కష్టాలను ఎదుర్కొంటున్నారని మళ్ళీ టిఆర్ఎస్ పార్టీనే కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన పాల్గొన్న. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగర్ దొడ్డి వెంకట్రాములు మాట్లాడుతూ వచ్చే స్థానిక ఎన్నికలకు సిద్ధం చేయడానికి. ఈ కార్యక్రమం జరుగుతుందని త్వరలోనే పార్టీని బలోపేతం చేసి సమర్థవంతంగా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొంటామని అన్నారు. ఎమ్మెల్యే పార్టీ మారడం దారుణమైన విషయమని అభివృద్ధి కోసమే మారినామని చెబుతున్నారని ఎటువంటి అభివృద్ధి కోరుకుంటున్నారు. ఏ అభివృద్ధిని ముఖ్యమంత్రి ముందు ఉంచారు. గద్వాలకు ఏ ఏ కోరికలు తీరుస్తారో ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రాత్రి పగలు శ్రమించి అన్ని విధాల తోడ్పడిన పార్టీని కాదని బయటికి పోయడం ప్రజలు జన్మించుకోలేకపోతున్నారని ప్రజల విశ్వాసాన్ని ఎమ్మెల్యే కోల్పోయాడని అన్నారు. రాష్ట్రంలో ఎవరు పోయిన బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పార్టీని వదులుతారని పార్టీ అనుకోలేదని. అనుకోకుండా జరిగిన ఈ సంఘటనతో పార్టీ త్వరలోనే కోలుకొని ప్రజల ముందుకు వచ్చిందని. ఈరోజు ఈ సభకు స్వచ్ఛందంగా ఇంత పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలిరావడం వెనుక పార్టీ పట్ల ప్రజలకున్న విశ్వాసాన్ని నమ్మకాన్ని . కేసీఆర్ ప్రభుత్వం పై ఉన్న ప్రేమను తెలియజేస్తుందని అన్నారు. ఒక వైపు వర్షాలు మరోవైపు వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతున్న. ఈ తరుణంలో స్వచ్ఛందంగా వందలాదిమంది తల్లి వచ్చి సభలు సభను విజయవంతం చేయడం చూస్తుంటే. రాబోయే కాలంలో బిఆర్ఎస్ పార్టీకి బంగారు భవిష్యత్తు ఉందని తెలిపారు. ఎమ్మెల్యే ఎమ్మెల్యే వెంట మరొకరు మాత్రమే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారని. మిగతా నాయకులు ఎవరు కాంగ్రెస్ కండువా కప్పుకోలేదని. కాంగ్రెస్ కండువా కప్పుకోవడానికి వారి ఇష్టపడడం లేదని విషయాన్ని బహిరంగంగానే తెలియపరుస్తున్నారని నాగర్ దొడ్డి వెంకటరాములు వివరించారు. ఎమ్మెల్యే పార్టీ మారిన అనంతరం అనేకమంది అభినందనలు తెలిపినప్పటికీ ఆ అభినందనలు మనస్ఫూర్తిగా వచ్చినవి కావని కాలానికి అనుగుణంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మారే తత్వాన్ని మాత్రమే వాళ్లు అధికార పార్టీకి వాళ్లు నిరూపించారని తెలిపారు. అధికార పార్టీకి ఎదురు నిలబడ లేక అభినందనలు తెలిపామని వారు అంటున్నారని వెంకట రాములు చెప్పారు. పార్టీలు మారడం పెద్దోళ్ళకే చెల్లుతుందని అట్టడుగు వర్గాల నాయకులు పార్టీలు మారితే అబండాలేసే వారు ఎన్నిసార్లు పార్టీలు మారారు. ప్రజలకు తెలుసునని ఇకనైనా ప్రజలు వారి నైజాన్ని వారి తత్వాన్ని తెలుసుకొని మసులుకోవాలని సూచించారు. కోట్లు తింటున్న గొప్పల గురించి మాట్లాడని వారు పేద నాయకుల గురించి గంటలు గంటలు మాట్లాడతారని ఇది ఈ ప్రాంతానికి శ్రేయస్కరం కాదని. ఇక్కడ ప్రజల్లో బ్రహ్మాండమైన మార్పు కోరుకునే తత్వమున్నప్పటికీ అనైక్యత వల్ల ఓడిపోతున్నారని రాబోయే కాలంలో ఐక్యతను ప్రదర్శించి వారిని ఎదుర్కోవాలని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీని వీడిన ఎమ్మెల్యే జడ్పీ చైర్మన్లు మళ్లీ పార్టీలోకి వస్తారు ఎందుకు కష్టపడతారని బయట జరుగుతున్న చర్చలు బాధ కలిగిస్తున్నాయని ఆపత్ సమయంలో పార్టీని వదిలిన వారు మళ్ళీ ఎలా పార్టీలోకి వస్తారని ఈసారి అటువంటి పరిస్థితి రానీయమని కష్టపడిన వారికే సముచిత స్థానం లభిస్తుందని అది నాయకత్వం హామీ ఇచ్చిందని వచ్చే ఎన్నికల్లో బీసీలకే టికెట్ కేటాయిస్తామని అధినాయకత్వం గంటాపతంగా చెప్పిందని ఆయన తెలిపారు. ఈ సమ్మేళనం ద్వారా ప్రజల శక్తిని ప్రజల సమ్మతన్ని పార్టీ భవిష్యత్తుని నిర్ణయించే దిశగా అడుగులు వేస్తున్నామని పార్టీ నిర్మాణాన్ని పెంచుకొని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని దీటుగా ఎదుర్కొంటామని గత స్థానిక ఎన్నికల్లో జరిగిన విధంగానే ఈసారి ఫలితాలు ఉంటాయని. మళ్లీ ప్రజలు బిఆర్ఎస్ ని కోరుకుంటున్నారని ఆయన విశ్వాసాన్ని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ఎనిమిది నెలల కాలంలోనే ఇచ్చిన హామీలను తుంగల్లో తొక్కిందని .నెరవేర్చలేదని కరెంటు కష్టాలు నీళ్ల కష్టాలు పతకాల కష్టాలు. రైతుబంధు కష్టాలు రైతు భీమా కష్టాలు. కల్యాణ లక్ష్మి కష్టాలు .మన కళ్ళ ముందే కదలాడుతున్నాయని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉన్న మాజీ ఎంపీపీలు., జడ్పీటీసీలు. ఎంపిటీసీలు. సర్పంచులు. గ్రామ నాయకులు మళ్లీ తిరిగి పార్టీ వైపు చూడాలని మీ నాయకత్వంలోనే రాబోయే ఎన్నికల ఎదుర్కొందామని ఆయన ఎమ్మెల్యే వర్గానికి సూచించారు. గతంలో గద్వాల నియోజకవర్గంలో బ్రహ్మాండమైన బిఆర్ఎస్ నాయకత్వం ఉందని. అదే నాయకత్వం తిరిగి పొంచుకుంటుందని ఆయన విశ్వాసాన్ని ప్రకటించారు. ఈ సభకు బీచుపల్లి సభ అధ్యక్షత వహించగా వ్యాఖ్యాతగా కురువ మల్లయ్య. బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనంతపురం జయరామిరెడ్డి .ఎర్ర వల్లి రాములు. రంగు మద్దిలేటి. పటేల్ జనార్దన్ రెడ్డి అడ్వకేట్ దామోదర్. అడ్వకేట్ రాము. బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు సృజన. టవర్ మక్బుల్ . బాబు గౌడు. నరసింహ .కృష్ణ. తదితరులు పాల్గొన్నారు